# పాయకరావుపేటలో అక్రమ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం

## కలెక్టర్ ఆదేశాలతో పరిశీలించిన డిఎల్‌పిఓ మూర్తి

వార్త ప్రభావం



పాయకరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేటలో భారీ అపార్ట్మెంటుల నిర్మాణం,, నిభందనలకు తిలోదకాలు.. కోట్లలో డబ్బులు సంపాదిస్తున్న బిల్డర్లు!! అనే శీర్షికన ప్రభాతవార్తలో మంగళవారం వార్తాకథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్తకథనంపై స్పందించిన జిల్లాకలెక్టర్ రవిసుభాష్ తక్షణమే పాయకరావుపేటకు వెళ్ళి పాయకరావుపేట అపార్ట్మెంటు నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలను పరిశీలించాలని డిఎల్‌పిఓ ఎస్ఎస్ఎస్ఎన్ మూర్తిని ఆదేశించారు. దీంతో డిఎల్‌పిఓ మూర్తి పంచాయితీ ఇవోపిఆర్‌డి చంద్రశేఖర్, ఇవో చంద్రశేఖర్‌లను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక పత్రికలో వచ్చిన అక్రమఅపార్ట్మెంట్ నిర్మాణాన్ని సిబ్బందితో కలిసివెళ్ళి పరిశీలించారు. ఈ స ంధర్భంగా మూర్తి ప్రభాతవార్తతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు తాను పాయకరావుపేటలో అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాన్ని పరిశీలించానని దీనికి సంభందించిన వివరాలను కలెక్టర్‌కు నివేదిస్తానని చెప్పారు. మరోరెండురోజుల్లో పాయకరావుపేట వచ్చి పాయకరావుపేట పంచాయితీలో జరుగుతున్న పలుఅంశాలపై పూర్తివివరాలు తెలియచేస్తానని చెప్పారు. ఈ సంధర్భంగా ప్రభాతవార్త పంచాయితీ పరిధిలో జరుగుతున్న పలుఅక్రమనిర్మాణాలు అలాగే అక్రమనిర్మాణాలలో నివశిస్తున్న వారికి ఇంటిపన్ను పంచాయితీ వేయకపోవడం దీనివల్ల పంచాయితీ నష్టపోతున్న విషయం తదితరఅంశాలను డిఎల్‌పిఓ దృష్టికి తీసుకువెళ్ళింది. దీంతో డిఎల్‌పిఓ మూర్తి స్పందిస్తూ ఈఅంశాలన్నీ తనదృష్టికి వచ్చాయని అవన్నీ పరిశీలించి తగుచర్యలు తీసుకుంటానని చెప్పారు. కాగా ప్రభాతవార్త కథనంలో వేసిన పోటోలో ఉన్న ఒక అపార్ట్మెంటును మాత్రమే డిఎల్‌పిఓ మూర్తి పరిశీలించారు. ఇలాంటి అక్రమనిర్మాణాలు అనేకం ఉన్నాయి. వాటినికూడా పరిశీలించి ఈ అక్రమ నిర్మాణాలకు పుల్‌స్టాప్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులకు 900 పుస్తకాలు వితరణ



పాయకరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణ మంచినడవడికతో మెలగాలని పాయకరావుపేట సిఐ అప్పలరాజుతెలిపారు. మంగళవారం పాయకరావుపేట కెహెచ్‌వాడ జెడ్‌పిహైస్కూలు నందు యుఎస్‌ఎలో నివాసం ఉంటూ భారతదేశంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న జాస్తిశివ రూ30వేల విలువచేసే 900 పుస్తకాలను వితరణగా ఇచ్చారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ అప్పలరాజు విద్యాదానం చేస్తున్న జాస్తిశివ సేవలను కొనియాడారు. విద్యార్థులకు పుస్తకపఠనంపట్ల జాస్తిశివ ఆసక్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం రవికుమారి, పిఇటి ప్రసాద్, ఉపాధ్యాయులు మురళి, మంగాదేవి, సుష్మ, విజయభానుకోటే, హెడ్‌కానిస్టేబుల్ వెంకటకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమాంభిక అమ్మవారి పండుగ మహోత్సవం



కశింకోట డిసెంబర్ 13,ప్రభాతవార్త

మండలంలోని తాళ్ళపాలెంలోని మంగళవారం శ్రీసోమాంభిక అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా జరిగింది.అమ్మవారి పండగ మహోత్సవం చిన్ని వారి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఘనంగా జరిపారు.జాతీయ రహదారి వద్ద గల అమ్మవారి ఆలయంలో మంగళవారం గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.మండల జట్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మలసాల కిషోర్,మాజీ మునసబు ఆలయ ధర్మకర్త చిన్ని సన్యాసినాయుడు,తాళ్లపాలెం మాజీ సర్పంచ్ చిన్ని వల్లభనారాయణరావు,భీమవరం సర్పంచ్ హనుమంతు వెంకట్ ,మండల వైసీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయుకులు చిన్ని రాజీవ్ తదతరులు పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీపడమటమ్మ అమ్మవారి నెల పండగ..**

మండలంలోని జమాదులపాలెం,రామన్నపాలెం,విసన్నపేట తదితర గ్రామాలలో మంగళవారం శ్రీపడమటమ్మ వారి నెల పండగ మహోత్సవం ఘనంగా జరిగింది.అమ్మవారి లోవలో గల ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# హైవే రహదారి పనులు వద్ద వాహన తనిఖీలు



రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున 516 జాతీయ రహదారి నిర్మాణ పనులు వద్ద జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రోడ్డు వెడల్పుగా జరుగుతున్న ఈ పనులు వద్ద ప్రమాదాలు జరుగకుండా ఈ తనిఖీలను నిర్వహిస్తున్నామని ఎస్ఐ అన్నారు. ప్రమాదాల నివారణకు వేగ నియంత్రణ, హెల్మెట్, సీట్‌బెల్టును తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, కరుణకుమార్, ఎపియస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త పాఠశాల భవనం కోసం గిరిజనుల నిరసన

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం పాకవెల్తి గ్రామంలో శిధిలావస్థస్థితికి చేరిన జిపియస్ పాఠశాల స్ధానంలో కొత్త భవనం నిర్మించాలంటూ గిరిజన సంఘం ఆద్వర్యంలో ఆగ్రామ గిరిజనులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గిరిజన సంఘ మండల నాయకులు మేలిన రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుండి మూడో తరగతి వరకూ సుమారు 20 మంది విద్యార్ధినీ, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. పాఠశాల భవనం పెచ్చులు ఊడి విద్యార్థుల మీదపడే పరిస్థితి నెలకొందని, వర్షం వస్తే పాఠశాల అంతా కారిపోతుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నాడు..నేడు పనుల్లో రూ.26 వేలు నిధులు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిందని, ఆడబ్బులు దేనికీ సరిపోవని గిరిజన సంఘ నేత జర్తా రాజబాబు అన్నారు. నూతన భవనం మంజూరు చేయకపోతే పోరాటంచేస్తామని రాజబాబు వెల్లడించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పి.సత్యనారాయణ, లోతా శ్రీను, ఎం.శ్రీను, ఎం.రాంబాబు, ఎం.వినోద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు 180 ట్యాబ్‌లు : ఎంఇఓ కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్దినీ, విద్యార్థులకు ఆఫ్‌లైన్ పద్దతిలో బైద్యూస్ యాప్ ద్వారా సులభతరంగా విద్యాబోధన చేయడానికి 180 ట్యాబ్‌లు మండల విద్యాశాఖ కార్యాలయానికి మంగళవారంనవచ్చాయని యంఇఓ కె.తాతబ్బాయిదొర తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు జిల్లా విద్యాధికారి కార్యాలయం నుండి ట్యాబ్‌లు వచ్చాయన్నారు.

# రెండోరోజూ 'ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర'



కొయ్యూరు, డిసెంబర్13, ప్రభాతవార్త

ఆదివాసీజెఎసి నేతృత్వంలో చేపట్టి ఆదివాసీహక్కుల పరిరక్షణకై యాత్ర మండలంలో రెండోరోజైన మంగళవారం కూడా కొనసాగింది. మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఈ యాత్ర సాగింది. బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దనే ప్రధాననినాదంతో ఈనెల 30న పాడేరులో పెద్దఎత్తున చేపట్టనున్న ఆదివాసీగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసేదిశగా ప్రచారం నిమిత్తం చేపట్టిన ఈ యాత్రకు గిరిజనుల నుంచి స్పందన కనబడుతోంది. ఈ సంధర్భంగా ఆదివాసీజెఎసి కన్వీనర్ రామారావు దొర, స్ధానికమండలనేతలు మాకాడబూరుగులయ్య, బూరుగు వెంకటరావు, సాసుంవాణీప్రకాష్, దేవదానం, కాకరచిన్నారావు, పిట్టలరాజుబాబు తదితరులు పాల్గొని ఆదివాసీగర్జనను విజయవంతం చేయాలని కోరారు. అటుపై తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందించారు.

# తూర్పులో జోరుగా సమీక్షా సమావేశాలు



ఆరిలోవ, డిసెంబర్ 13, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 9,10,13 వార్డులో మంగళవారం వైఎస్సాఆర్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సమీక్ష సమావేశాల్లో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం సైనికుల పనిచేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు నియమాకం చేపడుతున్నామని, అదేవిధంగా గృహ సారధులు కూడా నియమకం చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు ప్రజలకు మేలు చేసే విధంగా కార్యకర్తలు, నాయకులు పనిచేసి వైఎస్సాఆర్ పార్టీకి మేలు చేసేవిధంగా పని చేయాలన్నారు. ముఖ్యంగా అవినీతి రహితి పరిపాలన అందిచడమే జగన్మోహన్‌రెడ్డి ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 9వ వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసు, 10వ వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు, వైదా నారాయణ రావు, కంట్రెడ్డి కన్నబాబు, 11వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం శిక్షణకు తరలివెళ్లిన గిరిజన కానిస్టేబుల్ అభ్యర్థులు



పాడేరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త

పోలీస్ శాఖ స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ధనఖాస్తు చేసుకున్న గిరిజన యువతీ యువకులకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం యూత్‌ట్రైనింగ్ సెంటర్‌లో నెల రోజుల పాటు కానిస్టేబుల్స్ పోటీ పరీక్షలకు ఏవిధంగా ప్రిపేర్ కావాలనే దానిపై శిక్షణ ఇచ్చేందుకు పాడేరు పోలీస్ సబ్‌డివిజన్ పరిధినుంచి 81 మంది గిరిజన యువతీ యువకులను అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక ఆర్టీసి బస్సుల్లో మంగళవారం పాడేరు నుంచి పంపించారు.కానిస్టేబుల్ పోస్టులకు ధరఖాస్తు చేసిన వారికి పోలీసులు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించి అందులో అర్హులైన యువతీయువకులను ఎంపిక చేసి కానిస్టేబుల్ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి పంపి ంచారు.పాడేరు నుంచి శిక్షణకు రంపచోడవరం వెళుతున్న కానిస్టేబుల్ అభ్యర్థులను పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు దగ్గర ఉండి రెండు బస్సుల్లో అభ్యర్థులను తరలించారు.కానిస్టేబుల్ పోస్టుల భర్తీకై నోటిఫికేషన్ విడుదల అయిన నేపధ్యంలో గిరిజన అభ్యర్థులకు అల్లూరి జిల్లా వ్యాప్తంగా 350 మందిని పోలీస్ శాఖ ఎంపిక చేసి వీరికి పోటీ పరీక్షల్లో ఏ విధంగా పరీక్షలకు సిద్ధం కావాలనే దానిపై నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు.

# ప్రతీనెల 1వ తేదీన ఉపాధ్యాయుల జీతాలు, పెన్షన్ జమ చేయాలి

## ఎపిటిఎఫ్ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం

పాడేరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త



పాఠశాల విద్య ఉపాధ్యాయుల జీతాలు ప్రతీ నెలా ఆలస్యం కావడంతో ఒకటవ తేదీనే చెల్లించాలని, అలాగే గత కొన్ని నెలలుగా జీతాలు,పెన్షన్లు చాల ఆలస్యంగా ఉపాధ్యాయుల జీతాలు, పెన్షన్లు జమ అవుతున్నందున ఒకటవ తేదీనే జీతాలు,పెన్షన్ జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఇందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అల్లూరి జిల్లా ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు పాడేరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మండల తహశీల్దార్ త్రినాధనాయుడుకు ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన్‌రావు,జిల్లా ఉపా ధ్యక్షులు ఎ.శ్యామ్‌సుందర్,జిల్లా కార్యదర్శి కె.సూర్యకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు సోంబాబు, పాడేరు మండల శాఖ అధ్యక్షులు కె.పోతురాజు,ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్,నగేష్, ఎస్.శాంతకుమారి, ఎస్.తిరుపతిరావు, పూజారి దేముళ్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదో వార్డులో రిలయన్స్ టవర్ తొలగించాలి



చోడవరం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

చోడవరం పదవార్డులో రిలయన్స్ టవర్‌ను తొలగించాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. పదోవార్డు ప్రాంతంలో కందుకూరి కనకరాజు ఇంటివద్ద నిరసన కార్యక్రమం వార్డు మెంబర్ నేమాల ధనలక్ష్మీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తూ నూకాంబికా కల్యాణ మండపం వెనుక కందుకూరి కనకరాజు ఇంటిపై అక్రమ నిర్మాణంగా రిలయన్స్ సెల్‌టవర్ చేపడతావున్నారు. దీనివల్ల రేడియేషన్ పెరిగిపోయి చుట్టుపక్కల నిర్వాసితులు అనారోగ్య సమస్యలు పోటెత్తే పరిస్థితి ఏర్పడతాయని అధికారులకు పదోవార్డు మెంబర్ నేమాల ధనలక్ష్మీ అధికారులకు తెలియపరిచినా సెలటవర్‌ను తొలగించడంలో అధికారులు బిల్డింగ్ యజమాని కుమ్మక్కయి కనీసం నిర్వాసితుల తాలూకా ఆరోగ్య సమస్యలపై ఆలోచన చేయకుండా గతంలోనే బిల్డింగ్‌కు ఎటువంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు తెలియజేసినా నేటికి కూడా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అధికారులు లంచాలకు అలవాటు పడి పోయి ప్రజల జీవితాలతో చెలగాటాలు పడుతున్నారని పదో వార్డు ప్రాంతంలో నిర్వాసితులకు అనారోగ్య సమస్యలు తలెత్తితే దీనికి పంచాయతీ అధికారులదే బాధ్యతని వెంటనే స్పందించి సెల్‌టవర్‌ను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. బిల్డింగ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. బిల్డింగ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నేమాల హరి, హుస్సేన్ నూకరత్నం శంకరరావు మల్లేశ్వరరావు పదోవార్డు ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# 17న సీజ్ చేసిన వాహనాలను ఎస్‌ఈబి స్టేషన్ వద్ద వేలం పాట

పాడేరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో సారాయి, ఇతర నేరాలకు సంబందించిన సీజ్ చేసిన వాహనాలను విశాఖ ఎస్‌ఈబి డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వులు మేరకు అల్లూరి జిల్లా పాడేరు ఎఎస్‌పి తుహిన్ సిన్హా పర్యవేక్షణలో ఎస్‌ఈబి అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు పాడేరు ఎస్‌ఈబి స్టేషన్ వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించనున్నామని ఎస్‌ఈబి స్టేషన్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావునా ఆసక్తి గల వారు సీజ్ చేసిన వాహనాలు వేలంపాటలో పాల్గొనాలని సిఐ తెలిపారు.వేలం పాటలో పాల్గోన దలచిన వారు ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు.బయానా సొమ్ముగా రూ/-5 వేల రూపాయలు వాపసుచేయబడే సొమ్ము చెలించలాని సిఐ సంతోష్ తెలిపారు.వేలం పాటలో అత్యధికంగా పాడే వ్యక్తి పూర్తి సొమ్మును జిఎస్‌టితో పాటు అదే రోజు తప్పని సరిగా చెల్లించాలని సిఐ స్పష్టం చేసారు.ఈ వేలం పాటలో స్కూటర్,బజాజ్ పల్సర్,హీరో హోండా గ్లామర్,బజాజ్ ఆటో,ప్లాటినా మోటార్ సైకిల్,హోండా సైన్,హోండా డియో స్కూటీ,హోండా ఫ్యాషన్,బజాజ్ పల్సర్,వైట్అండ్ బ్లూడియో,హోండా యాక్టీవ్,పల్సర్ బైక్,ఆటోలు ఉన్నాయని సిఐ సంతోష్ తెలిపారు.ఈ వేలం పాల ప్రభుత్వ షరతులకు లోబడి ఉంటాయని సిఐ సంతోష్ స్పష్టం చేసారు.

# మహిళలను ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలి

చోడవరం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



సీపీఐ మహిళ సమాఖ్య సభ్యత్వం చోడవరం పంచాయితీలో రైతుబజారు ఎడ్లవీధిలో వున్న మహిళలు స్ధానికంగా వున్న వైసీపీ పార్టీ వున్న కార్యకర్తలు పెడుతున్న ఇబ్బందులకు మహిళలు చాలా మంది మహిళ సమైక్య సీపీఐ పార్టీలో సభ్యత్వం తీసుకుని ఇకపై మహిళపై జరుగుతున్న దాడులు గాని మహిళలు ఇబ్బంది పెట్టి పరిస్థితుల్లో స్ధానికంగా వున్న వైసీపీ కార్యకర్తలు పై చర్యలు తీసుకోవాలని ఎడ్లవీధిలో మహిళలను ఇబ్బంది పెడుతున్నట్టుగా మా దృష్టికి వచ్చిందని ఇకనై చోడవరం పంచాయతీ పరిధిలో మహిళలపై ఎటువంటి దాడులు జరిగినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షులు గోవాడ కనకమాలక్ష్మీ చోడవరం మండల కార్యదర్శి సోధురి దేవి వరలక్ష్మీ తదితరులు వెంకటేశ్వరస్వామి పార్కు వద్ద సమావేశం ఏర్పాటు చేసుకుని మహిళలు చేత సభ్యత్వం తీసుకున్నారు.

# అమలాపురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

నక్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు నక్కపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో అమలాపురం గ్రామంలోని ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సూరకాసుల గోవిందరావు, ఏరిపల్లి చిన్నబ్బాయి, ఒరిసిల సింహాచలం, వంకసూరిబాబు, ఏరిపల్లి అప్పలరాజు, చింతకాయల సత్యం, రాకతిరాజు, చిట్టీమేని సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగుపడుతున్న విద్యాప్రమాణాలు



ఎస్‌రాయవరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

విద్యార్థుల్లో విద్యాప్రమాణాలశాతంలో మెరుగుదల స్పష్టంగా కనిపిస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. మంగళవారం ఉదయం కొర్రుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్సు ఫేర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ప్రవేశించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు విద్యార్థులు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. పాఠశాలలోని సరస్వతీ, గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 20 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాలను పరిశీలించి వాటి పనితీరును అడిగితెలుసుకుని సంతృప్తివ్యక్తంచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చేపట్టిన చర్యల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనాశక్తి అవగాహన పెరుగుతాయన్నారు. దానికి నిదర్శనమే ఈవైద్యానిక ప్రదర్శనగా అభివర్ణించారు. భావితరాలకు మంచి సైంటిస్టులు తయారయ్యేవిధంగా ప్రస్తుత పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పోలవరపులోవలక్ష్మి, కోఆపరేటివ్‌బ్యాంకు అధ్యక్షుడు చేకూరిరామురాజు, గ్రామ ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం, మండలవిద్యాశాఖాధికారి మూర్తి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నమ్మి సూర్యనారాయణ, వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



నక్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

డాక్టర్‌వైఎస్ఆర్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నక్కపల్లి సిహెచ్‌సి నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కంటి శస్త్రచికిత్సా శిబిరంనుండి చెందిన 25మంది వృద్దులకు ఆపరేషన్లు కొరకు విశాఖపట్నం ప్రభుత్వ ప్రాంతీయ నేత్రవైద్యశాలకు తరలించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నక్కపల్లి సిహెచ్‌సి నుండి ప్రతినెలా సుమారు 50 మందిని శస్త్రచికిత్సల కొరకు తరలించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం కంటివెలుగు అప్తాలిక్ ఆఫీసర్ మజ్జిగణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపునందు సుమారు 55 మందికినేత్ర పరీక్షలు జరిపారు. విజన్‌సెంటర్ సిబ్బంది కన్నూరిచంటి, వైద్యసిబ్బంది తమసేవలు అందించారు.

# పాత్తేరులో ఆవుల్లో విజృంభిస్తున్న లంపిస్కిన్ వైరస్

## ఆందోళనలో ఆవుల పెంపకందారులు



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో లంపిస్కిన్‌వైరస్ ఆవులలో వ్యాపించడంతో పాడిరైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులలో అతివేగంగా సోకుతున్న ఈ వైరస్ ముదిరితే ప్రాణగండం ఉందంటున్నారు. ఆవులలో లంపివైరస్ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అయితే వీటికి వైద్యం అందించడంలో పశువైద్యాధికారులలో స్పందన లేదంటున్నారు. పశువులను పీడించేందుకు ఈ వైరస్ పుట్టిందా అన్నట్టుగా ఉందని పెంపకందారులు అంటున్నారు. చర్మసంబంధ వ్యాధులు ఆవులలో సోకినట్టు తెలియచేస్తున్నారు. లంపిస్కిన్‌వైరస్‌కు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని లంపిస్కిన్‌వైరస్ సోకిన పశువులు పాల్తేరులో గుర్తించినట్టు వైద్యాధికారి సాయిశంకర్ తెలియజేశారు. వ్యాక్సిన్ చేసినప్పటికీ మరలా ఈ వైరస్ మళ్ళీ వ్యాపిస్తున్నట్టు అన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఈ వైరస్ ఉందని పశువులపెంపకందారులను వైరస్ వేయించుకునేందుకు అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. వైరస్ సోకిన పశువులకు వ్యాక్సిన్ వేసినప్పటికీ మరలా రావడంతో పాడిరైతులు ఆందోళనచెందుతున్నారని తెలిపారు. గ్రామాలలో పాడిరైతులకు చెందిన ఆవులు అన్నింటికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వైద్యాధికారి సాయిశంకర్ తెలియజేశారు.

# నాదెండ్లకు ఘనస్వాగతం పలికిన అభిమానులు

నక్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాకుళంజిల్లా పర్యటన ముగించుకుని ఉభయగోదావరి జిల్లాల పర్యటనకు వెళుతున్న పిఎసిచైర్మన్ నాదెండ్లమనోహర్‌కు మార్గమధ్యం పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన రాష్ట్రపార్టీప్రధానకార్యదర్శి బోడపాటిశివదత్ ఆధ్వర్యంలో నక్కపల్లి, ఎస్‌రాయవరం మండలాలకు చెందిన జనసైనికులు ఘనస్వాగతం పలికారు.



పూవులతో నాదెండ్లను ముంచెత్తారు. జనసైనికుల ఉత్సాహం చూసిన నాదెండ్ల ఆనందం వ్యక్తం చేశారు. చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలుకరించారు. ముఖ్యనాయకులు అందరినీ బోడపాటి శివదత్ నాదెండ్లకు పరిచయం చేశారు.

# అతిధి అధ్యాపకులు అవసరం

## మీ బయోడేటాను అందజేయండి : ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య

నక్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీకళాశాల నక్కపల్లిలో కామర్సు, కెమిస్ట్రీ, కంప్యూటర్‌సైన్సు, స్టాటిటిక్సు, జువాలజీ, సబ్జెక్టులను బోదించేందుకు అతిధిఅధ్యాపకులు అవసరంగా అలాగే ఎన్నికైన అర్హతకలిగిన అధ్యాపకులకు గౌరవవేతనం కళాశాలఫీజులనుండి ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిఫాల్ డాక్టర్ మల్లిశివయ్య తెలిపారు. పిజిలో 55శాతం కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను కళాశాలలో అందచేయాల్సిందిగా తెలియజేశారు.

# హైడ్రో పవర్‌ప్రాజెక్టును ఆపకపోతే ఆందోళన ఉధృతం

## గిరిజన సంఘం నేతలు సరుమూర్తి సూరిబాబు, అప్పలనాయుడు

కొయ్యూరు, డిసెంబర్13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు, చింతపల్లి మండలాల్లోని గానుగుల, యర్రవరం గ్రామాలమధ్య హైడ్రోపవర్‌ప్రాజెక్టు నిర్మాణానికి స్థానిక గిరిజనులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా ఆదానికి అప్పగించడం అన్యాయమని గిరిజనసంఘంనేతలు ఎస్.సూరిబాబు, వై.అప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్ధానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణంవలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, కొయ్యూరు, చింతపల్లి మండలాల్లోని 32గ్రామాల గిరిజనులు స్థిరాస్థులు కోల్పోయి వారి జీవనం ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. గిరిజనులు ఇంత పెద్దఎత్తున నిరశన చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోకుండా ఒకడుగు ముందుకేసి ఆదానికి అప్పగించడం అన్యాయమన్నారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వానికి రాష్ట్రంలోని వైసిపిప్రభుత్వం పూర్తిగా దాసోహమైపోయినట్టు కన్పిస్తోందని దుయ్యబట్టారు. పీసాకమిటీ తీర్మానంలేకుండా, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ఈ ప్రాజెక్టుకు సంభందించి తీర్మానం ఎలా చేశారని? ప్రశ్నించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే తీసుకోకపోతే గిరిజనులంతాకలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలి

### పాడేరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**పాడేరు, డిసెంబర్13, ప్రభాతవార్త**

మంగళవారం అన్ని మండలాలలో పిలుపులో భాగంగా పెదబయలు మండల తహశీల్దార్ ఆత్మహత్య ఘటనపై పాడేరు తహశీల్దార్ వి.త్రినాధరావుకి వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో పని చేస్తున్న ఉద్యోగుల పట్ల అధికారులు వేధింపులు మానుకోవాలని, ఆదివాసి ప్రాంతంలో పని చేస్తున్న ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, పెదబయలు మండల తహశీల్దార్ ఆత్మహత్యపై విచా రణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని, తహశీల్దార్ ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఐటీడీఏ పీఓను రక్షించడం కోసం గిరిజన ఉద్యోగులను బలి చేయడం సరికాదని తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని, లేనిపక్షంలో ఆదివాసి ప్రాంతం అంతా ఉద్యమ ఉద్రిక్తం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యల పరిష్కారంలో చొరవ చూపండి

### మ్యుటేషన్లు, ధృవపత్రాల జారీలో తాత్సారం వద్దు -పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచండి -ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు పాఠశాలలు సందర్శించాలి

**పాడేరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు స్పందన సమస్యలపై నిరంతరం సమీక్షలు జరుపుతున్నందున స్పందన సమస్యల పరిష్కారంలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఐటిడిఎ అధికారులు, గృహనిర్మాణ, పంచాయితీ, మెడికల్ అండ్ హెల్త్, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు విధంగా పరిష్కరించాలని, అందుకు సంబంధించిన ఫోటోలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13 కోట్లు మంజూరయ్యాయని, అందులో 50 శాతం పారిశుధ్య నిర్వహణకు ఖర్చు చేయవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతి పంచాయితీ నుండి రెండు వేల రూపాయలు ఎంపిడిఓ కు బదలాయిస్తే మండలానికి రెండు ట్రాక్టర్లు అద్దెకు ప్రతి పంచాయితీలో అదనపు పారిశుధ్య సిబ్బందిని కేటాయించి ఒక డ్రైవ్‌లా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. మరొక 32 మంది కార్యదర్శులు జిల్లాకు వస్తారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, కొత్తగా ఒక వెయ్యి వరకు రిజిస్ట్రేషన్, మరో 2,500 వరకు జియో టేగింగ్ పెండింగ్ ఉన్నందున త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో ఆశించిన స్థాయిలో గృహ నిర్మాణాలు లేవని, ఆయా డివిజన్లలో గృహ నిర్మాణ ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నిర్మిస్తున్న సిసి రోడ్లు నాణ్యతగా లేవని, సరైన వాటరింగ్ ద్వారా నాణ్యత మెరుగు పరచాలని ఆదేశించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు తప్పనిసరిగా నెలలో ఐదు ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు సందర్శించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లా నుండి శిక్షణ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాషా, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస రావు, సర్వ్ అండ్ ల్యాండ్స్ ఎడి మోహనరావు, పంచాయితీ రాజ్ ఇఇ లావణ్యకుమార్, అనంతగిరి మండలం నుండి జేసి జే.శివ శ్రీనివాసు, ఐటిడిఎల నుండి ప్రాజెక్ట్ అధికారులు, డివిజన్ల నుండి సబ్ కలెక్టర్లు, మండలాల నుండి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు వలలు, బోట్లకు లైసెన్సులు ఇవ్వండి

### ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి డిమాండ్

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపుమేరకు జరుగుతున్న ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా సుజన కోట పంచాయితీ గొడుగుల పుట్టు గ్రామంలో మండలం తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమం మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వర్యంలో గొడుగుల పుట్‌లో మత్స్యకారులకు ప్రభుత్వం వల్ల ఏమీ ఉపయోగం లేదని ఇదేం ఖర్మ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో గిరిజన మత్స్యకారులను పూర్తిగా విస్మరించారని గిరిజన మత్స్యకారులు అంటే వైసిపి ప్రభుత్వానికి చిన్న చూపు అన్నారు. మైదాన ప్రాంత మత్స్యకారు లకు ఏ రకంగా సంవత్సరానికి రూ.10,000 ఇస్తున్నారో అదే రకంగా గిరిజన ప్రాంతం మత్స్య కార కుటుంబాలకు కూడా ఇవ్వాలని గిరిజన మత్స్యకారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించాలని మత్స్యకారులకు లైసెన్సులు లేకపోవడం వల్ల పడవ ప్రమాదంలో మర ణిస్తే కనీసం ఐదు లక్షలు ఇన్సూరెన్స్ కూడా లేనటువంటి దౌర్భాగ్య దుస్థితిలో గిరిజన మత్స్య కారులు ఉన్నారని వైసిపి ప్రభుత్వం వల్ల మత్స్యకారులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని మత్స్య కారుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం మాట్లాడుతూ గిరిజన మత్స్యకారులకు న్యాయం జరిగిందని గిరిజన ప్రాంతం తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి జరిగిందని రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ఉన్నారని అన్ని వర్గాల ప్రజలకు వైసీపీ ప్రభుత్వం బాదుడే బాదుడు చేస్తుందని వైసిపి ప్రభుత్వంలో ఇదేమి ఖర్మ అని ప్రజలందరూ మొత్తుకుంటున్నారని మండల పార్టీ అధ్యక్షులు కిల్లో బలరాం అన్నారు. మండల పార్టీ సెక్రటరీ కె జగత్ రాయి మండల నాయకులు కిల్లో లైకోన్ చిన్ని మాజీ సర్పంచ్ ప్రసాద్ కిషోర్ కుమార్ ఆనంద్ గిరిజన మత్స్య కారులు లక్ష్మణ్ పాత్ర గంగాధర్ గణేశ్వరరావు సోమన్న ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ధర్మానగర్‌లో ప్లాస్టిక్‌పై అవగాహన

**మాధవధార, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



55వ వార్డు ధర్మానగర్‌లో మంగళవారం జేసీ-5 ఆర్జీవి కృష్ణ, ఎస్.జనదన్, ఎస్ఎస్, మాధవి, ఏపీడి, వార్డు సీఓ వార్డు ఎస్ఐ తదితరులు ధర్మానగర్‌లో పర్యటించి ప్లాస్టిక్‌పై అవగాహన, విభజన ప్రచారం కార్యక్రమం, ఏఎల్ఓ కార్యకలాపాలు, ఇంటింటికి సేకరణ, వినియోగదారులు ఛార్జీలు, సీఎల్ఎపి వాహన తనిఖీ, డెంగ్యూపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**రంపచోడవరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ఏజెన్సీలోని వివిధ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి పాస్ అయిన వెంటనే పాలిటెక్నిక్‌లో జాయిన్ అయ్యేవిధంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర పాలిటెక్నిక్ టెక్నికల్ విద్య డైరెక్టర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో మండల విద్యా శాఖ అధికారులతో అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ప్రధాన ఉపాధ్యాయులతో సిఆర్‌టిలతో పాలిటెక్నిక్ సాంకేతిక విద్య అభివృద్ధి కొరకు రాష్ట్ర పాలిటెక్నిక్ విద్యా డైరెక్టర్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండల చైర్మన్ చదలవాడ నాగరాణి రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సమావేశం నిర్వహించారు. టెక్నికల్ విద్యా డైరెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని ప్రతి ఐటీడీఏ పరిధిలో 2014 సం.లో పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని ప్రతి పాఠశాలలో 8వ తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లెక్కలు, ఫిజిక్స్ విద్యపై దృష్టి పెట్టే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని ఆమె అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియం బర్స్‌మెంట్ భోజన వసతి సౌక ర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళా శాలలో 22 కోర్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఎడల ఆయా కోర్సులను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలు పొంద వచ్చని ఆమె అన్నారు. పాలిటెక్నిక్ విద్యపై ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఆరు నెలల పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని, పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి పాస్ అయిన విద్యార్థులందరికి సాంకేతిక విద్యపై ముందుగా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు జాయిన్ అయ్యేందుకు ఏమైనా సమస్యలు ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ విద్య డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, పాలిటెక్నిక్ డెవలప్మెంట్ అధికారి మురళి అసిస్టెంట్ గిరిజన సంక్షేమశాఖ అధికారులు హాసిని, రామ తులసి, మండల విద్యాశాఖ అధికారులు మల్లేశ్వరరావు, తాత అబ్బాయి దొర, ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌టిలు తదితరులు పాల్గొన్నారు.

## సంత షెడ్డుల నిర్మాణాలను పరిశీలించిన సర్పంచ్



**చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నిర్మిస్తున్న సంతషెడ్డులను నాణ్యతతో నిర్మించాలని స్థానిక సర్పంచ్ దురియాపుష్పలత తెలిపారు. ఆమె మంగళవారం సంత షెడ్డుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డు నిధుల నుంచి రూ.15 లక్షలు పంచాయితీ నిధుల నుంచి రూ.5 లక్షలు ఈ సంత షెడ్డులకు ఇవ్వటం జరిగిందన్నారు. మండల కేంద్రంలో బుధవారం సంత జరుగుతుండడం చేత ఈ సంత షెడ్డలను నిర్మిస్తున్నామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారస్తులు వ్యాపారం సాగించవచ్చని, నాణ్యతతో త్వరితగతిని ఈ షెడ్డులు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్‌ను కోరారు. జడ్పిటిసి పోతురాజు బాలయ్య జె.ఇ. చంద్రశేఖర్ కాంట్రాక్టర్ జెమిని శ్రీను పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన కార్యక్రమం : ఎమ్మెల్యే

**హుకుంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



గిరిజన గ్రామలల్లోని సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయుటకే గడప గడప మన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అరుకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ అన్నారు. మంగళవారం మండలంలోని పెదగురువు, ఎగమాల పాడు, దిగమాలపాడు, మాసాడ, గొందివలస గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి వివరించి సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకొని తమ గ్రామాలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. గృహాలు, నూతన కార్డులు, ఫించన్లు, తాగు నీటి సౌకర్యం ఇవ్వాలని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి మంచినీటి సౌకర్యంతో పాటు అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు పింఛన్లు కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి నిధులు మంజు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజుబాబు, జెడ్పిటిసి మత్యలింగం, వైస్ ఎంపిపి ప్రియంక, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండబాబు, సర్పంచ్లు ఈశ్వరమ్మ, వెంకటపూర్ణిమ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశేష్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి నైని సత్తిబాబు, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రామక్రిష్ణ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ గౌరిశంకర్, సచివాలయం కార్యదర్శులు కృష్ణకుమార్, సుధారాణి సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సమగ్ర ప్రణాళిక శిక్షణ



**మాడుగుల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీలలో సమగ్ర ప్రణాళిక అభివృద్ధిపై రెండు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం మాడుగుల ప్రారంభమైంది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామధర్మజ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండిఓ పీ మీనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో రానున్న రోజుల్లో గ్రామపంచాయితీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటిని తయారు చేయు విధానం అవసరాలు వంటి వివిధ అంశాలపై రెండు రోజులపాటు గ్రామ కార్యదర్శులకు సర్పంచులకు ఎంపిటిసిలకు శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని సమగ్ర అవగాహనతో ప్రణాళికలు రూపొందించాలని ఎంపిపి రామధర్మజ విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు టివి రాజారాం కొత్తపల్లి శ్రీనివాసరావు జడ్పిటిసి కె రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు

**చోడవరం డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం చోడవరం మండలం గోవాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ, పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలను అందిస్తున్నారని, ఈ పథకాలను మరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మ శ్రీ ప్రజలకు వివరించారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సచివాలయం, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సంజీవని మెగా మెడికల్ క్యాంపు



**జి.మాడుగుల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు జి.మాడుగుల పోలీసుల ఆధ్వర్యంలో సంజీవని మెగా మెడికల్ క్యాంపును లువ్వాసింగి పంచాయితీ సంగులోయ గ్రామంలో జి.మాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీను వాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం అమృత హృదయ ట్రస్ట్, విశాఖ ఐ హాస్పిటల్ తరుపున డాక్టర్స్, సిబ్బంది, జి.మాడుగుల పీహెచ్‌సీ డాక్టర్ శశికాంత్, సిబ్బంది కలిసి సుమారు సంగులోయ చుట్టు పక్కల 12గ్రామాల నుండి వచ్చిన 600 మంది ప్రజలకు ఆరోగ్యపరమైన ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగి తెలుసుకొని వారిని చెక్ చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. పోలీస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఐ క్యాంప్‌లో సుమారు 100 మంది వరకు తమ కళ్లను తనిఖీ చేయించుకున్నారు. అందులో పది మంది వరకు కంటి ఆపరేషన్ అవసరం ఉండటం వల్ల వారిని వైజాగ్ ఐ హాస్పిటల్‌కి తీసుకెళ్లటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల పోలీస్ సిబ్బంది, లువ్వసింగి సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ దొర, జి.మాడుగుల రాజకీయ నాయకులు, గ్రామ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## తెదేపా బలోపేతానికి కార్యకర్తలకు సూచనలు

**జి.మాడుగుల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



జి.మాడుగుల గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వి.కొండలరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎస్.చిట్టిబాబు, కె.కొండబాబులు మాట్లాడుతూ మండలంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీలు, సేవామిత్రలు ఇంటింటికి వెళ్ళి వారి అభిప్రాయం తీసుకుని, వారిచేత పార్టీ కార్యాలయానికి మిస్సుడు కాల్ ఇవ్వాలని తెలిపారు. పార్టీకి సంబంధించి బలోపేతం కోసం కొన్ని సూచనలు కార్యకర్తలకు తెలియజేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కె.కళ్యాణం, పి.భీంబాబు, వి.చిరంజీవి నాయుడు, టి.గంటన్నదొర, ఎం.లక్ష్మణరావు, కె.భీంబాబు, కె.పిన్నయ్య, ఎంపిటిసిలు, జి.అప్పారావు, ఈశ్వరరావు, ఎస్.కొండలరావు, కె.నితిన్, ఐ.మత్సరాజు, కొండబాబు, ఎల్.మహేష్, నీలకంఠం, కె.రాజయ్య, జి.రాజేష్, ఆర్.కొండబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీహరికోట సార్ సెంటర్లో మన గిరిజన విద్యార్థులు



**పాడేరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుండి 127 మంది ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు విజ్ఞాన యాత్రకు వెళ్లిన విధితమే. ఈ నేపథ్యంలో ఉదయం స్పేస్ సెంటర్ చేరుకున్న విద్యార్థులను స్పేస్ సెంటర్ ఇంజనీర్లు ఆహ్వానం పలికి వారికి అతిథి గృహంలో 20 గదులు కేటాయించారు. అనంతరం వారిని స్పేస్ సెంటర్ రాకెట్ లాంచింగ్ ప్యాడ్‌లను చూపించి ఆడిటోరియంలో రాకెట్స్ తయారీ, పని చేసే విధానాలను స్పేస్ సెంటర్ డైరెక్టర్ మురళి కృష్ణ వివరించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ సూచనలు మేరకు స్పేస్ సెంటర్ అధికారులు విజ్ఞాన యాత్రకు వెళ్లిన విద్యార్థులకు అతిథి మర్యాదలు జరి గాయి. అదేవిధంగా పిఓ సూచనలు మేరకు అటవీ శాఖాధికారులు కూడా స్పందించి నేలపట్టు పక్షి సంరక్షణ కేంద్రాన్ని దగ్గర ఉండి చూపించారని చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రామరాజు పడాల్ శ్రీహరికోట నుంచి తెలిపారు. ఈయన తో పాటు పాడేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆంగ్ల మాధ్యమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.గంగాభవాని, గుత్తులపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సింహాచలం, పిడిలు కె.రామకృష్ణ, బి.దేమ, కె.కుమారి, ఎఎన్ఎం కె.లలిత పాల్గొన్నారు.

## గిరిజనులను అవగాహేళన చేసే ఐటిడిఏ పిఓ మాకొద్దు

### అరకు సర్పంచుల ఫోరం, ఎంపీటీసీల ఫోరం, ఎంపీపీతో కూడిన బృందం తీవ్ర నిరసన



**అరకులోయ డిసెంబర్ 13 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా, పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణకు గిరిజనులంటే చిన్నచూపని, తమ పట్ల చులకనగా వ్యవహరించడం, అవహేళన చేస్తూ మాట్లాడడం, సమస్యలపై ప్రస్తావించిన ప్రతిసారీ అవమానిస్తున్న పాడేరు ఐటిడిఏ పిఓను వెంటనే బదిలీ చేయాలని అరకు మండల సర్పంచుల ఫోరం, మండల ఎంపిటిసిల ఫోరం, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, పార్టీలకతీతంగా ముక్తకంఠంతో నిరసన తెలిపారు. వెంటనే పాడేరు నుంచి పీవో రోణంకి గోపాల కృష్ణను బదిలీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. గిరిజనులు అంటే అసహ్యించుకునే పీవో తమ సంక్షేమానికి, అభివృద్ధికి ఏ విధంగా పాటుపడతారో ప్రభుత్వమే చెప్పాలన్నారు. ప్రజా ప్రతినిధులకు సంబంధం లేకుండా గిరిజనుల సాంప్రదాయాలకు వ్యతిరేకంగా నడిచే ఇటువంటి పిఓ తమకొద్దని పేర్కొన్నారు. అరకులోని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఉషారాణి, వైస్ ఎంపీపీలు కిల్లో రామన్న, కొర్రా సుమాంజలి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎల్ బీ భీమరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పాండి రమేష్ పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచు పెట్టెలి సుష్మిత, చినలబుడు సర్పంచ్ బురిడి ఉపేంద్ర, పెదలబడు ఎంపీటీసీలు దురియా ఆనంద్, సమర్ధి శత్రుఘ్న, మాదల ఎంపిటిసి స్వామి, రామచంద్ర, చంపి, సెరగం ఎంపిటిఎలు సోమల్లి, జానకి సంయుక్తంగా పిఒ తీరుకు నిరసనగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజనులను నీచాతి నీచంగా ఐటిడిఏ పిఓ గోపాలకృష్ణ చూస్తున్నారని, సమస్యలపై నివేదించడానికి వెళ్లిన ఆదివాసీల పట్ల చులకనగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గిరిజన జాతి పట్ల ఇంత చునకలన భావన ఉన్నా పిఓ తమకు అవసరం లేదని తేల్చి చెప్పారు. గిరిజన జాతి నాశనాన్ని కోరుకునే రోణంకి గోపాలకృష్ణను వెంటనే బదిలీ చేయాలని గిరిజన సంక్షేమాన్ని అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని ఇక్కడ పిఓగా నియమించాలని డిమాండ్ చేశారు.

## గడపగడపకూ మంచి చేశాం.. జగన్‌ని మరోసారి ఆశీర్వదించండి

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి





**గూడెంకొత్తవీధి, డిసెంబర్13, ప్రభాతవార్త**

తర తమ అనే బేధం లేకుండా గడపగడపకూ మంచి చేశామని ఇంత మంచి సంక్షేమ పాలన అందించిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రజలను కోరారు. జీకే వీధి మండలం సీలేరు గ్రామ సచివాలయం పరిధిలోని మంగళవారం మారుమూల ప్రాంతం లైకాన్పూర్, చంద్రపల్లి, చింతపల్లి క్యాంపు 1, చింతపల్లి క్యాంపు 2, అల్లూరి వీధి గ్రామాలలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 160 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. గడపగడపకూ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. వాలంటీర్ వ్యవస్థ ఏ విధంగా పని చేస్తుంది.. ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రతి ఇంటికీ జరిగినటువంటి మేలును భాగ్యలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడప గడపకూ మేలు చేసిందని కులాలు, ప్రాంతాలు, మతాలకు అతీతంగా రాజకీయాలను పట్టించుకోకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చిందని చెప్పారు. నిరాశ్రయులు, పెన్షన్ దారులు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రజలంతా కూడా జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ పిలుపునివ్వడంతో తామంతా సమస్యలు తెలుసుకోవడానికి ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఎంపీటీసీ పీ.సాంబమూర్తి, ఎంపీపీ బి.కుమారి, జడ్పిటిసి శివరత్నం, సీలేరు వైఎస్ఆర్సిపి నాయకులు ఏ.కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సిహెచ్ ఆనంద్, పి.ఏసీఎస్ చైర్మన్ పి.ప్రసాద్, గూడెం ఎంపిటిసి పి.నాగమణి, ధారకొండ ఎంపీటీసీ రామన్న, ధారకొండ సర్పంచ్ ఎం.రాజు, దామానపల్లి సర్పంచు కె.రామకృష్ణ, పెదవలస సర్పంచు వంశీ, వైఎస్ఆర్సిపి మండల నాయకులు బి.లక్ష్మణ్, ఎ.అంజి, పి.బుజ్జి, ఎన్.వెంక ట్రావు, పి.సుమలత, డి.గణేష్, కే.బలరాం, పి.సత్యనారాయణ, నూకరాజు ఎం.చంద్ర పాల్గొన్నారు.

## వేములవలసలో విశాఖ డెయిరీ ప్రారంభం

**భీమునిపట్నం, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



వేములవలసలో అంకం బ్రదర్స్ వారి నూతనంగా ప్రారంభించిన విశాఖ డెయిరీని ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబుతోపాటు భీమిలి నియోజకవర్గ వాణిజ్య విభాగ జనరల్ సెక్రెటరీ గుండు చిన్నబాబు వేములవలస కెఆర్‌బి యూత్ అధ్యక్షులు గొర్ల సంతోష్ కుమార్ ఆనందపురం మండల ఐటిడిపి అధ్యక్షులు సారిక విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పేరుకుపోయిన ఎర్రమట్టి తొలగింపు

**భీమునిపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



శనివారం, ఆదివారం కురిసిన వర్షాల వల్ల భీమిలి బీచ్ రోడ్డులో ఉమర్ అలీషా ఆశ్రమం వద్ద గల రోడ్డు మీద ఎర్రమట్టి పేరుకుపోయిందని దానివల్ల ప్రయాణీకులకు ఇబ్బంది అవుతుందని మంగళవారం అధికారులకు సమాచారం అందించి ఆ మట్టిని తొలగించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఎ.ఎమ్.హెచ్.ఓ., శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, జీవీఎంసీ 3వ వార్డ్ వైఎస్ఆర్‌సిపి నాయకులు గుండసు మధు నాయుడు, అనపర్తి సూర్యప్రకాశ్, వాసుపల్లి ఎల్లజీ, సి.హెచ్.గౌరీ నాయుడు, జి.సన్యాసిరావు, డింగి దుర్గ రెడ్డి, ఎం.శేషు, ఎం.సత్తిబాబు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా శిబిరం

**పద్మనాభం డిసెంబర్ 12 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పరిషత్ కార్యాలయంలో పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయితీరాజ్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ప్రజా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ మండలంలో ప్రతి పంచాయితీ పరిధిలో ఎంపీటీసీ పరిధిలో క్షేత్రస్థాయిలో కుటుంబ అవసరాలు సామాజిక అవసరాలు వ్యవసాయంగా మౌళిక పరిస్థితులపై ప్రతి ఒక్క సర్పంచ్ ఎంపీటీసీ ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఒక ప్రణాళిక వచ్చే ఆర్థిక సంవత్సరానికి అవసరమయ్యే విధంగా రూపొందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమం 14వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అయినాడ ఎంపిటిసి కోరాడ రవణమ్మ అయినాడ సర్పంచ్ మామిడి అరంజ్యోతి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్‌లు గృహ సారథుల నియామక సమీక్ష సమావేశంలో అవంతి



**భీమునిపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం 2024 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యాచరణలో సచివాలయ కన్వీనర్‌లు గృహ సారథులు నియామకంపై సమీక్ష సమావేశం మంగళవారం భీమిలి నియోజకవర్గం జీవియంసి వార్డు నాయకులతో అవంతి సామాజిక భవనం - పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి బాలరాజు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి శ్రీని వాసరావు నాయకులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏవీ చేయలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని వాటిని సంపూర్ణంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన గొప్పదని ఇది రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపునకు ఎంతో దోహదపడతుంది కనుక నాయకులు సమన్వయంగా కలిసి కన్వీనర్‌లు గృహ సారథులు నియమించి బాధ్యతతో అందరూ కలిసి పార్టీ బలోపేత దిశగా పనిచేయాలని మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇన్‌చార్జ్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో రజతం కైవసం చేసుకున్న అరుణ




గాజువాక, డిసెంబర్13, ప్రభాతవార్త.

ఈనెల 9,10,11తేదీలలో కర్నూల్ జిల్లా ఆత్మకూరు లో జరిగిన అండర్ 18రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో అక్కిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె.అరుణ రజత పతకం కైవసం చేసుకుంది. కర్నూల్, విజయనగరం, గంటూరు, నెల్లూరు జట్లపై గెలుపొందిన విశాఖ జట్టు ఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించిన అరుణ రాష్ట్రస్థాయి పోటీల్లో రజక పతకం సాధించినందుకు గానూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఇస్మాయిల్‌పాఠశాల హెచ్ఎం కాంతం సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## జస్టిస్ సోమయాజులను మర్యాదపూర్వకంగా కలిసిన వారణాసి దినేష్‌రాజ్



గాజువాక, డిసెంబర్13, ప్రభాతవార్త.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులను మంగళవారం సింహాచలం ట్రస్టు బోర్డు మెంబర్ వారణాసి దినేష్‌రాజ్ ఆయన నివాసం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన కుమార్తె వివాహం సందర్భంగా స్వామి వారి ప్రసాదాన్ని వధూవరులకు అందజేయాలని ఉద్దేశ్యంతో ఆయనని కలిసి ప్రసాదాన్ని శేషవస్త్రంను అందజేశారు. నూతన వధూవరులను కుటుంభ సమేతంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంను దర్శించి స్వామి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించడం జరిగిందని దినేష్ తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ ఆళ్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో ఆరోగ్య కేంద్రం పనులను పర్యవేక్షించిన గుడివాడ అనూష లతీష్

గాజువాక, డిసెంబర్13, ప్రభాతవార్త.

జీవీఎంసీ 68వ వార్డులో నిర్మాణం అవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను మంగళవారం వార్డు కార్పొరేటర్ గుడివాడ అనుష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నారని ఫిబ్రవరి నెలలో ఆసుపత్రిని ప్రారంభిస్తామని తెలిపారు.

## 75వ వార్డులో బిజెపి ప్రవాస్ యోజన

గాజువాక, డిసెంబర్13, ప్రభాతవార్త.

మూడవ రోజు బీజెపి ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పెదగంట్యాడ మండలం 75వ వార్డు అధ్యక్షులు కిలాని ముసలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, మండల ఇంచార్జి పట్నాయక్ పాల్గొన్నారు. శక్తి కేంద్ర ప్రముఖ్‌లను బూత్ కమిటీలను పర్యవేక్షించారు. వివిధ మోర్చాలు, స్థానిక నాయకులు కలిసి చర్యలు జరిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గురప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక టీడీపీ కార్యాలయంలో ఇదేమి కర్మ కరపత్రాలు విడుదల

గాజువాక, డిసెంబర్13, ప్రభాతవార్త.

ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఉన్న సమస్యల పై కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు గోమాడ వాసు, ఎస్.రతన్‌కాంత్, అనంత్, బుల్లేట్ శ్రీను, నాయుడు, బాబా, రమణ, కొవిరి, హరికృష్ణ, పోలరాజు, నాయకులు పాల్గొన్నారు. ఈ కరపత్రంలో అమలుకాని సాధ్యం కానీ ఎన్నో అబద్దాలతో కూడుకున్న వాగ్దానాలు ఇచ్చి గద్దెక్కి ఈరోజు రాష్ట్రం మొత్తం ఇదేమి కర్మ అనుకునే రేంజ్‌లో పరిపాలిస్తున్న సైకో ముఖ్యమంత్రి పాలన పోవాలి మళ్లీ సైకిల్ పాలన రావాలి అని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## రంగురాళ్ళ క్వారీ వద్ద ప్రత్యేక నిఘా : డిఎఫ్ఓ రాజారావు

గొలుగొండ డిసెంబర్ 13,ప్రభాతవార్త



అరిల్లోవ అటవీ ప్రాంతంలో రంగురాళ్ళు క్వారీ వద్ద ప్రత్యే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు నర్సీపట్నం డి రాజారావు అన్నారు. రెండు రోజులు క్రితం అరిల్లోవ అటవీ ప్రాతంలో వెలుగులోకి వచ్చి రంగురాళ్ళ క్వారీని డిఎఫ్ఓ పరిశీలించారు. తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తవ్వకాలకు పాల్పుడిన వ్యక్తులపై అరాతీస్తున్నామని తగిన అదారాలతో వారిని అదుపుతోకి తీసుకుటున్నామన్నారు. ఇప్పటికే సిబ్బందిని ఇక్కడ 24గంటలు కాపలాగా ఉంచి బేస్‌క్యాంపు కూడా సిద్దం చేసినట్లు తెలిపారు. తవ్వకాలు జరగకుండా పతిష్టమై ఏర్పాటు చేసామని అన్నారు. తవ్వకాలకు పాల్పుడిన వారిని గుర్తించి కేసులు నమెదు చేస్తామన్నారు. అరిల్లోవ అటవీ ప్రాంతంలో బారీ కందకం తవ్విన ప్రాంతంలోనే కోత్తగా క్వారీ వెలుగు చూసి వారం రోజులుగా తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. క్వారీలో తవ్వకాలకు పాల్పుడినట్లు 27మందిపై అడ్డల్లోవ,పుత్తడిగైరంపేట.మరో రెండు గ్రామాలకు చెందిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయన వెంట రేంజర్ పి లక్ష్మీనర్సు,ఇన్‌చార్చు సెక్షన్ అధికారి కేవి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల సాధికారత ప్రదర్శనలో అరకు ఎంపి

కొయ్యూరు, డిసెంబర్13, ప్రభాతవార్త



ఈనెల13న ఢిల్లీలోని అలింకోసంస్థ ఆధ్వర్యంలో కేంద్రసామాజికన్యాయం, సాధికారతమంత్రిత్వశాఖ ఆదేశాలమేరకు వికలాంగుల సాధికారతకొరకు ఏర్పాటుచేసిన ప్రదర్శనలో అరకుఎంపి గొడ్డేటిమాధవి పాల్గొన్నారు. అలింకో సంస్థ వికలాంగుల సంక్షేమంకొరకు చేస్తున్నకార్యక్రమాలగూర్చి ఈ సంధర్భంగా ఎంపిమాధవి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అరకుపార్లమెంటు ప్రాంతాన్ని సంస్థప్రతినిధులు సందర్శించి ఈ ప్రాంత గిరిజనులకు సంస్థ కార్యక్రమాలను చేరువచేయాలని సంస్థ ప్రతినిధులను కోరారు.

## అధికార పార్టీ అండదండలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లలో అవకతవకలు

### జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఓటర్లు నమోదు అవకతవకలపై జ్యూడిషియల్ ఎంక్వైరీ చేయమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ తరపున డిఆర్‌ఓకి మెమరాండంని సమర్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్ధి గాదు చిన్నకుమారిలక్ష్మి, చోడవరం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తుల తాతయ్యబాబు, మాడుగుల ఇన్చార్జ్ పీవీజికుమార్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజన రమేష్, బిపిఎస్ నాయుడు, సూరే సతీష్, అక్కిరెడ్డి రమణబాబు విల్లూరి రమణబాబు, అందిబోయినశేషు, మల్ల శివన్నారాయణ, మల్ల గణేష్, కుప్పిలి జగన్, బుద్ధ భువనేశ్వరరావు, బుద్ధ విశ్వనాథం పీలా శ్యాము, కొణతాల బాల, పోలిమిర నాయుడు, సాలాపు నాయుడు కోరుబిల్లి మహాలక్ష్మి జామి రాజు తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నయోదు పారదర్శకంగా జవాబు దారితనంగా జరగలేదు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లబ్ధిచేకూర్చే విధంగడా ఓటర్ల నమోదు చేశారు. ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో అనర్హులు ఉన్నట్లు వచ్చిన అభ్యంతరాలపై అధికార యంత్రాంగం తక్షణం జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ డిఆర్‌ఓకి ఇచ్చిన నివేదికలో డిమాండ్ చేశారు. ముసాయిదా జాబితాలో అనర్హులు 6,773 ఓటర్లు ఒకటికి మించి ఎక్కువసార్లు నమోదు అయ్యారని మరో 1764 మంది అనర్హులు ఉన్నారని ఎన్నికల కమిషన్ గుర్తించిందంటే అవకతవకలు ఏ స్థాయిలో జరిగాయో తెలుస్తుందన్నారు. డిప్లొమా, ఐటిఐ, ఇంటర్మీడియట్, పదోతరగతి, ఐదో తరగతి పాస్ అయిన విద్యార్థుల పేర్లను జాబితాలో చేర్చారు. అని ఆరోపణలు పై ఎంక్వయిరీ చేయించాలన్నారు.ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికి సచివాలయం వాలంటరీల ద్వారా అధికార యంత్రాంగం అధికార వైయస్సార్‌సీపీ నేతలు అడ్డగోలుగా మండల తాసిల్దారును భయపెట్టి గంప గుత్తుగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించారని దొంగ సర్టిఫికేట్లతో ఓటర్ నమోదు ప్రక్రియ జరిగిందని దీనిపై విచారణ అత్యవసరమని దొంగ చాటున అడ్డుదారున ఎన్నికల్లో అధికార యంత్రం భయపెట్టి ఏదోరంగా ఎన్నికల్లో గెలుపొందాలని జగన్‌రెడ్డి పన్నాగం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు నమోదు కోసం సరిగ్గా దాఖలు చేసిన దరఖాస్తులను వాలంటరీల సమాచారంతో జిల్లాలో పెద్ద సంఖ్యలో తిరస్కరించారు. అన్నారు. వీటన్నిటిపై డిఆర్‌ఓ సమాధానమిస్తూ ఇప్పటికీ జరిగినఅవకతవకలపై ఎన్నికల కమిషన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తక్షణంవీటిపై సవరణలు చేసి అసలైన సిసలైన వాటర్ల జాబితాను తయారు చేయిస్తామని డిఆర్‌ఓ టీడీపీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

## సీఎం జగన్ రాక నేడు

7వ పేజీ తరువాయి

చేరుకుంటారు. అనంతరం 4గంటలకు నెల్లిమర్ల ఎమ్మెల్యే వారి కుమారుడి వివాహానికి హాజరవుతారు. 4.25 గంటలకు స్థానిక నేతలకు మాట్లాడుతారు. 4.45 గంటలకు హెలీకాప్టర్ ద్వారా విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడినుంచి సాయంత్రం 5.10 గంటలకు విశేష విమానం ద్వారా గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరకుంటారు. సాయంత్రం 6గం.కు రోడ్డు మార్గం ద్వారా మంగళగిరి చేరకుంటారు. సాయంత్రం 6.30 గం.కు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కుమార్తె వివాహానికి హాజరవుతారు. అనంతరం 6.45 గంటలకు మంగళగిరి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆయన నివాసస్థానానికి 6.55 గం.కు చేరకుంటారు.

## పిఎసి సభ్యుడిగా.. జనబంధు విజయసాయిరెడ్డి

7వ పేజీ తరువాయి

సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నెరవేర్చడంతో పాటు నా వంతు సహకారం అందిస్తానని ట్వీట్టర్ వేదికగా ఆయన తెలియజేశారు.

## జీతాల చెల్లింపుల జాప్యంపై ఉద్యోగుల ఆందోళనకు ఎమ్మెల్సీ మాధవ్ మద్దతు

7వ పేజీ తరువాయి

సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేషెంట్సు ముఖ్యంగా పింఛనర్లు అనేక ఇబ్బందులు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వలనే ఇలాంటి పరిస్థితి తలెత్తిందని ఎమ్మెల్సీ మాధవ్ విమర్శించారు. ప్రతి నెలా ఇదే తంతు జరగడం వలన ఉద్యోగులలో జగన ప్రభుత్వం పట్ల వ్యతిరేకత తీవ్రతరమవుతుందని పేర్కొన్నారు. కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఖచ్చింతంగా ప్రతీనెలా 1వ తేదీన జీతం, ఫించన్ అందేలావిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్ఎలౌసి మాధవ్ ఆ ప్రకటనలో కోరారు.

## 32వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 13 ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 32వ వార్డులోని బూత్ నెంబర్ 34,40లో గల అల్లిపురం, యల్లపువారి వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సాయంత్రం 33వ వార్డులోని వెంకటేశ్వర మెట్ట, మూడు గుళ్ల ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. బాబ్జీ మాట్లాడుతూ ఎక్కడ తిరుగుతున్న వార్డుల్లో ప్రభుత్వ మీద తీవ్రమైన వ్యతిరేకత కనబడుతుందని ప్రజలు విసిగిపోయి ఉన్నారని అసలు పాలన జరుగుతుందా అన్న ప్రశ్న సామాన్యుడు కూడా ఎదురవుతుందని ప్రతీ సామాన్యుడు కూడా వాళ్ల పడుతున్న కష్టాలను వివరిస్తుంటే చాలా జాలి అనిపిస్తుందని చాలా చోట్ల టిడ్కో ఇళ్ల కోసం గతంలో మేము డబ్బులు కట్టము, కానీ మాకు ఎమ్మెల్యే ఇల్లు రాకుండా చేశారని, మళ్లీ ఇప్పుడు వాలంటీరులు వచ్చి 35 వేలు కడితే ఇళ్లు ఇస్తారని చెబుతున్నారని, గతంలో కట్టిన డబ్బులు మాకు సంబంధం లేదని చెబుతున్నారని బాబ్జీ తెలియజేశారు. వారికి మేము ప్రస్తుతం అధికారంలో లేవు కాబట్టి ఏమీ చేయలేని పరిస్థితిని అదే చంద్రబాబు నాయుడు ఉంటే పేదల పక్షాన నిలబడి అడిగిన వెంటనే కాదనకుండా ఏ పనైనా చేయగల సమర్థుడని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని వచ్చి ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పు చేయకుండా అందరూ కూడా చంద్రబాబు నాయుడు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్షిణ నియోజక వర్గ క్లస్టర్ ఇన్‌చార్జి పుక్కళ అప్పన్న, 33 వార్డు నుంచి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డా.చక్రవర్తి, వార్డు అధ్యక్షులు బంటుమిల్లి సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి విలూరి తిరుమల దేవి, 32,33 వార్డు ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణపై కలెక్టర్ సుమిత్‌కుమార్ అసంతృప్తి

పాడేరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం దుంబ్రిగుడ మండల పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డ్రగ్ స్టోర్స్, మందులు, ల్యాబరేటరీ తనిఖీ చేశారు. అక్కడ మందులు, ఇతర వస్తువులు పడి ఉండటాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సరిగా సర్ధించి నీట్‌గా ఉంచాలని, వాటిని ఫొటోలు తీసి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బెడ్ షీట్లు మార్చాలని, డస్ట్‌బిన్లు సక్రమంగా వినియోగించాలని, ఆరోగ్య కేంద్రంతోపాటు, పరిసరాలు శుభ్రంగా ఉంచి రోగులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని, రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్కడ ప్రభుత్వం సరఫరా చేసిన బయో కెమికల్ ఆనలైజర్లను ఇన్‌స్టాల్ చేయకపోవడం గుర్తించిన కలెక్టర్ వాటిని వెంటన్ ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. బీఎల్ఓల దగ్గర ఫారం 6,7,8లు లేవని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే ప్రింట్ చేసి ఇమ్మని కలెక్టరేట్ అధికారులను ఫోన్లో ఆదేశించారు. మండలంలో 87 గ్రామాలుండగా, 9 గ్రామాల్లో రీసర్వే పూర్తి అయి ్యందని, మిగిలిన గ్రామాల్లో రీ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. రీసర్వేలో ముందుగా గ్రౌండ్ పుత్తింగ్ చూడాలన్నారు. కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు పని చేయకపోవడంతో వాటిని మరమ్మత్తు చేయించాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సందర్శించి కలెక్టర్ భవనం శిథిలమైపోవడాన్ని గుర్తించి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడంతోపాటు, పర్యాటక స్థలమైన దాపరాయిలో పారిశుధ్య నిర్వహణకు మరో లక్ష రూపాయలు మంజూరు చేశారు. మండలంలో 18 పంచాయితీలలో 16 సచివాలయాలు ఉన్నప్పటికీ కేవలం ఐదుగురు కార్యదర్శులు మాత్రమే ఉన్నందున అనకాపల్లి నుంచి కొంతమందిని డిప్యూట్ చేయాల్సిందిగా డివిజినల్ పంచాయితీ అధికారిని ఆదేశించారు. జలజీవన్ మిషన్ కింద మంజూరైన పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరు అయిన పనులు పూర్తి అయినప్పటికీ బిల్లులు అప్‌లోడ్ చేయకపోవడం పట్ల పనులు పూర్తి అయిన వెంటనే బిల్లులు సబ్‌మిట్ చేయాలని హెచ్చరించారు. తదుపరి బిల్లపుట్టు గ్రామం సందర్శించిన కలెక్టర్ అక్కడ గర్భిణులు, ఆశ వర్కర్లతో మాట్లాడి వారికి సరైన సేవలు అందిస్తున్నదీ, లేనిదీ ఆరా తీశారు. రక్త పరీక్షలు నిర్వహించి, హిమోగ్లోబిన్ శాతం నమోదు చేయాలని, ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలు అందించాలని, పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతల వివరాలు అప్‌లోడ్ చేయాలని, అవసరమైన రిజిస్టర్లు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామంలో రేషన్ సరుకులు సరిగ్గా అందుతున్నదీ లేనిదీ తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ స్టాక్, ఆహారం పరిశీలించి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ మహేష్, ఉప తహశీల్దార్ ముజీబ్, మెడికల్ అధికారి డా.ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ షాపింగ్ స్టోర్ డిసెంబర్ 12 నుంచి 25 వరకు అన్వేషించండి

అల్లిపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

షాపింగ్ అవసరాలు, కోరికల జాబితాలను మీ కోసం మరియు మీరు ఇష్టపడే వారికోసం అమోజాన్.ఇన్ ప్రత్యేకంగా రూపొందించబడిన క్రిస్మస్ స్టోర్ తో నెరవేర్చడం ద్వారా మీ రమస్యమైన శాంతా జాబితాలను సిద్ధం చేసుకోండి క్రిస్మస్ ఆనందాన్ని వ్యాప్తి చేయండి. క్రిస్మస్ అలంకరణ, బహుమతి సెట్స్ పార్టీ అవసరాలు, స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, కిరాణా, కుటుంబ అవసరాలు ఇంటి అలంకరణ, బహుమతి సెట్స్ పార్టీ అవసరాలు, స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ , యాక్స్‌సరీస్, అమేజాన్ డివైజెస్, ఫ్యాషన్ మరియు సౌందర్యం అవసరాలు, ఇంకా ఎన్నో వాటి నుంచి విస్తృత శ్రేణి ఉత్పత్తులు పై స్టోర్ ఎన్నో డీల్స్ మరియు ఆఫర్స్‌ను అందిస్తోంది. స్టోర్ 25 నుంచి డిసెంబర్ 2022 వరకు లైవ్ లో ఉంటుంది.

## మింత్రా ఎండ్ ఆఫ్ సేల్-17 సిద్ధం

అల్లిపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

భారతదేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్ షాపింగ్ కార్నివాల్‌గా గుర్తింపు దక్కించుకున్న మింత్రా నిర్వహిస్తున్న ద్వివార్షిక ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ (ఈరోస్) 17న ఎడిషన్ దేశంలోని లక్షలాది మంది ఫ్యాషన్ అభిమానులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ లుక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. ఈ సీజన్ ఈరోస్ గత శీతాకాలపు ఎడిషన్ కన్నా 70శాతం ఎక్కువ స్టైల్ కౌంట్లతో పెద్దది కాగా ఆఫర్‌లో ఉన్న 6000ప్లస్‌ప్రసిద్ధ దేశీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్‌లలో 17లక్షలకు పైగా స్టైల్‌ను వినియోగదారులకు అందించనుంది. ఈ సీజన్ డిసెంబర్ 10 నుంచి 16వరకు కొనసాగుతుంది మింత్ర ఇన్సైడర్స్ (మింత్ర లాయల్టీ ప్రోగ్రామ్ సభ్యులు) కోసం ఎర్లీ యాక్సెస్ డిసెంబర్ 9నుంచి ప్రారంభమవుతుంది. ఈ 7రోజుల సీజన్‌లో వింటర్ వేర్, పార్టీ వేర్, ఎథినిక్ వేర్, బ్యూటీ మరియు పర్సనల్ కేర్ (బిపిసి) నివాసాలు, లైఫ్ స్టైల్‌తదితర విభాగాలలో సాటిలేని ఆఫర్‌లను దేశవ్యాప్తంగా 5మిలియన్ల ప్రత్యేక వినియోగాదారులకు అందించేందుకు సిద్ధంగా ఉంది.

## నయా.. ఏటీఎం నేరస్తులు..!

***బాబోయ్.. విశాఖలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో నయా మోసాలు వెలుగు చూస్తున్నాయి.. టెక్నాలజీ అందిపుచ్చుకొన్న నేరస్తులు దర్జాగా విమానంలో విశాఖ వచ్చి.. లాడ్జీలలో బస చేసి.. బట్టలు అమ్మే వంకతో రెక్కీ నిర్వహించి.. సులువుగా ఏటీఎం నేరాలకు పాల్పడ్డారు. ఏటీఎం సెంటర్లను బద్దలు కొట్టనూ లేదు. ఖాతాదారులను మస్కా కొట్టి డబ్బు కాజేయనూ లేదు. సాంకేతికతతో అనుకొన్న పని కానిచ్చేశారు. ఏకంగా నాలుగు ఏటీఎం సెంటర్లలో సుమారు పది లక్షల రూపాయలను డ్రా చేసుకొని పోలీసులకు సవాల్ విసిరారు. మన పోలీసోళ్ళు టెక్నాలజీలో తక్కువాళ్ళేం కాదు కదా. అదే టెక్నాలజీ ఉపయోగించి నయా నేరస్తులను కనిపెట్టి. అరదండాలు విధించారు.***

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా అంతరాష్ట్ర నేరగాళ్లు కొత్త కొత్త మోసాలకు తెర తీస్తున్నారు. టెక్నాలజీతో కనీవినీ ఎరుగని రీతిలో ఏటీఎం నేరాలకు పాల్పడుతున్నారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి లో శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏటీఎం కేంద్రాలను టార్గెట్ చేసి లక్షలు కాజేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసును ఛేదించారు. మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ శ్రీకాంత్ వివరాలను వెల్లడించారు.

**శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏటీఎం సెంటర్లే టార్గెట్..**

శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ తన సేవలను విశాఖ పాటు మరో ఏడు జిల్లాల్లో అందిస్తుంది. ప్రతీ శాఖలో శ్రీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏటీఎం సెంటర్లను అందు బాటులో ఉంచింది. ఈ మేరకు ఇటీవల ఏటీఎంలలో అప్‌లోడ్ చేసిన నగదు, డెలివరీ చేసిన నగదు మధ్య సరిపోవకపోవడాన్ని బ్యాంక్ అధికారులు కనుకొన్నారు. కంచరపాలెం, మురళీనగర్, గాజువాక, అనకాపల్లిలో ఉన్న నాలుగు ఏటీఎంల నుండి మోసపూరితంగా రూ.9,49,500 లను డ్రా చేసినట్టు ప్రాథమికంగా గుర్తించారు. దీంతో కంచరపాలెం, గాజువాక, అనకాపల్లి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.

**పవర్ సోర్స్ ద్వారా టెక్నాలజీతో కొత్త తరహా చీటింగ్**

శ్రీ కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు దిగిన పోలీసులు రంగం లోకి దిగారు. సీసీ టివి ఫుటేజ్లను పరిశీలించారు. గోడకు బిగించిన ఓపెన్ పవర్ సోర్స్ ద్వారా నేరస్తులు ఏటీఎం కార్డుల ద్వారా నేరాలకు పాల్పడినట్టు కనుకొన్నారు. ఇతర బ్యాంక్ ఏటీఎం లలో పవర్ సోర్స్ బాక్సులు సీలు వేయడమో లేదా ప్రత్యేకంగా ఒక గదిలో ఉంచడమో చేస్తారు. కానీ శ్రీ కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏటీఎంలలో మాత్రం ఓపెన్‌గా ఉండడం ద్వారా నేరస్తులు దానిని ఆసరాగా తీసుకొని కొత్త తరహా మోసానికి పాల్పడినట్టు దర్యాప్తులో తేల్చారు.

**డబ్బులు ఇలా డ్రా చేశారు..**

శ్రీ కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏటీఎంలలో ఓపెన్ సోర్స్ ద్వారా ఏటీఎం మోసాలకు పాల్పడ్డారు. ఏటీఎం నుండి నగదు విత్ డ్రా అవుతున్న సమయంలో నగదును పట్టుకొని పవర్ ఆఫ్ చేస్తారు. ఆ తర్వాత డబ్బులు డ్రా అవుతాయి. కానీ టెక్నికల్ ఎర్రర్ అని చూపి ఖాతాలో తిరిగి డబ్బులు జమ చేయబడతాయి. కానీ ఏటీఎంలో ఉన్న డబ్బులు మాత్రం తగ్గుతాయి. ఈ విధంగా నేరస్తులు పలు ఏటీఎం కార్డులను ఉపయోగించి సుమారు తొమ్మిది లక్షల రూపాయలు పైనే డబ్బులు డ్రా చేశారు.

**విమానంలో వచ్చి నేరాలు చేశారు..**

అంతరాష్ట్ర నేరస్తులు, రాజస్థాన్, బరంపురంకి చెందిన సాయికుల్ (25), రసీద్(24), ముస్తకీమ్ (21), షారుఖ్ అనే నలుగురు విమానంలో విశాఖ వచ్చారు. ఇక్కడ లాడ్జీలలో బస చేశారు. షారుఖ్ అనే వ్యక్తి టెక్నాలజీలో అందిపుచ్చుకొన్నవాడు. అతని సలహా మేరకు ఓపెన్ పవర్ సోర్స్ ఉన్న ఏటీఎం సెంటర్లను వెతికి కనిపెట్టారు. శ్రీ కనక మహాలక్ష్మి కో - ఆపరేటివ్ బ్యాంక్ ఏటి ఎంలలో ఓపెన్ పవర్ సోర్స్ విధానం ఉన్నట్టు గుర్తించారు. తర్వాత భరత్పూర్, ఆళ్వార్ డిస్ట్రిక్స్, రాజస్థాన్, గుర్గాన్, హర్యానా తమ స్నేహితులు, బంధువుల నుండి 74 ఏటీఎం కార్డులను తీసుకెచ్చి గత నెల 30న అనకాపల్లి, కంచరపాలెం పరిధిలో ఉన్న ఏటీఎం సెంటర్లలో పవర్ సోర్స్ పద్ధతిలో ఏటీఎం నేరాలకు పాల్పడ్డారు. మొత్తం నాలుగు ఏటీఎం సెంటర్ల ద్వారా 53 లావాదేవీలలో రూ.9,49,500లను డ్రా చేశారు. ఈ మేరకు నేరస్తులను ఈ నెల 12న ముగ్గురు నేరస్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.6,91,000లు, 78 ఏటీఎం కార్డులు, 12 కేజీల గంజాయి, స్కూటీ, బట్టలు, ఫ్లయిట్ టికెట్స్, మొబైల్స్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నేరస్తుడు షారుఖ్ పరారీలో ఉన్నాడు. చాకచక్యంగా ఏటీఎం నేరాలను ఛేదించిన వెస్ట్ జోన్ ఎసిపి అన్నపు నరసింహమూర్తి బృందాన్ని సీపీ శ్రీకాంత్ అభినందించారు. బ్యాంకుల యాజమాన్యాలు తమ ఏటీఎం లలో ఈ తరహా సాంకేతిక లోపాలు ఏవైనా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని సిపి శ్రీకాంత్ సూచించారు. ఈ తరహా నేరాలు జరగకుండా తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్రైమ్ డిసిపి నాగన్న, క్రైమ్ ఎడిసిపి గంగాధరం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రైమ్ తగ్గు ముఖం పట్టే దిశగా నిర్ణయాలు

### -నేర విభాగంతో సీపీ శ్రీకాంత్ వార్షిక సమీక్షా సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలో క్రైమ్ తగ్గు ముఖం పట్టే దిశగా పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ పలు నిర్ణయాలను తీసు కొన్నారు. మంగళవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన క్రైమ్ విభాగంతో వార్షిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరకాలంగా నగరంలో జరుగుతున్న వివిధ క్రైమ్ లపై సబ్ డివిజన్ల ప్రకారం విశ్లేషణ జరిపారు. పలు క్రైమ్‌లు జరిగిన తీరు, పడిన శిక్షలు విశ్లేషించారు. క్రైమ్ హిస్టరీ కలిగి ఉండి నగరంలో ఉన్న వారిపై తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డి.సి.పి జి. నాగన్న, క్రైమ్ సి.ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో సెబ్ అధికారుల విస్తృత తనిఖీలు

### -అనధికార మద్యం, నాటు సారా, మెథనాల్, రెక్టిఫైడ్ స్పిరిట్ రవాణా, విక్రయాలపై దాడులు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అనధికార మద్యం, నాటు సారా, మెథనాల్, రెక్టిఫైడ్ స్పిరిట్, డినర్ట్ స్పిరిట్‌ల రవాణా, విక్రయాలపై స్పెషల్ ఇన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వ హించారు. విశాఖ సిటి కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సూచనల మేరకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూప రింటెండెంట్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ డిటిఎఫ్, గాజువాక, డిటిఎఫ్ విశాఖ 1,2,3,4ల తో ఆరు టీములుగా ఏర్పడి పరవాడ మండలంలో తిక్కవానిపాలెం, ముత్యాలమ్మపాలెం, పర వాడ, ఫార్మాసిటీ, లంకెలపాలెం మొదలగు ప్రాంతాలలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. అనధికారికంగా సారాయి తయారు చేయుట, ఇతర రాష్ట్రాల అనధికారిక మద్యం కలిగియుం డుట, మెథనాల్, రెక్టిఫైడ్ స్పిరిట్, డినర్ట్ స్పిరిట్‌ల వంటి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నగర ప్రజలు ఎవరైనా మాదక ద్రవ్యాలు, మద్యం, ఇసుక, మెథనాల్, రెక్టిఫైడ్ స్పిరిట్, డినర్ట్ స్పిరిట్‌ల వంటి వాటి అక్రమ రవాణా, జూదం, పందేలు వంటి వాటి సమాచారం తెలిసిన యెడల వ్యాట్సాప్ నెంబర్ 14500కు సమాచారం అం దించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

## చైర్మన్ ఆధ్వర్యంలో ట్రస్టుబోర్డు సమావేశం

సింహాచలం ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామి ధర్మకర్తల మండలి సమావేశం ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు అధ్యక్షతన ఆలయ కార్యనిర్వహణధికారి త్రినాద్‌రావు వారి ఆధ్వర్యంలో ధర్మకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 38 అంశాలు ప్రతిపాదించ గా మూడు అంశాలు తప్ప, మిగతావన్ని ఆమోదించడం జరిగింది. ప్రదానంగా సుమారు 2నుండి 3కోట్ల అభివృద్ధి పనులు, భక్తులకు, మంచినీరు మరుగుదోడ్లు ,పువ్వులు అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, అంశాలు పై చర్చించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి అని తెలుగుదేశం మయంలో 578జివో, తీసుకుని వచ్చి ఇంప్లిమెంట్ చేశారు. దాని వలన దేవస్థానం గ్రామాలు భూసమస్య వలన చాలా ఇబ్బంది కలుగుతుంది అని ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల. శ్రీనుబాబు అన్నారు. భైరవస్వామి ఆలయంలో హుండిలో ఏర్పాటు చేయాలి అని అన్నారు. అదే విధంగా స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి అని అన్నారు.అవుట్ సోర్స్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి అని ఇప్పటి ఇచ్చిన 6వేలుతో బ్రతకడం చాలా కష్టం అని అన్నారు. ఆవుట్‌సోర్స్ ఉద్యోగులకు తక్షణమే జీతాలు పెరిగే విధంగా నిర్ణయము తీసుకోవాలి ట్రస్టుబోర్డు సభ్యులు, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## మన్యంలో అప్పన్న దీక్షలు

### ఏజెన్సీ ప్రాంతంలో ప్రచారం -కసిరెడ్డి సురేంద్రబాబు

సింహచలంప్రభాతవార్త

శ్రీవరమలక్ష్మినృసింహస్వామివారి చందన దీక్షలు మన్యంలో అత్యంత ఈత్సహంగా కసిరెడ్డి.సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మన్యంలో ప్రధానంగా చింతపల్లి ,పాడేరు, ముంచింగ్‌పుట్, పెదబాయిలు ,ప్రాంతంలో సుమారు 1000 మంది భక్తులు మాలదారణ చేశారు. సింహాద్రి అప్పన్న స్వామి దీక్షను విస్తృతంగా ,ప్రచారం చేస్తూ కసిరెడ్డి. సురేంద్రబాబు గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక చైత్యనాన్ని పెంచుతున్నారు. అదే విధంగా సింహచలం క్షేత్రం వైభవం వర్ణిస్తూ, సింహాద్రినాదుని పూజా విదానాన్ని వివరించారు. మాలదారణ స్నేహితులు, దాతలు ఇచ్చిన ధన సహాయంతో వస్త్రాలు మాలలు ఉచితంగా అందించడం జరిగిందని గురుస్వామి సురేంద్రబాబు తెలిపారు.

## చిన్నయ్యపాలెంలో పులి సంచారం?

గొలుగొండ డిసెంబర్ 13,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం గ్రామ సమీపంలో పులులు కనిపి ంచినట్టు సమాచారం. మంగళవారం సాయంత్రం గ్రామ సమీంలో తోటలో కోళ్ళు అరుస్తుండటంతో మహిళ వెళ్లి చూడగా పులి అంటూ కేకలు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎకటి పెద్దది,రెండవది చిన్నది ఉన్నట్లు వెంటనే తమ మగవారిని పిలిచి పులులను చూసాని చెప్పినట్లు చెబుతున్నారు.గ్రామంలో మగవారు అందరు కూడి సమీప తోటల్లో గాలించారు. ఇక్కడకు దగ్గరతో తాండవ జలాశం ఉండటంతో అక్కడకు సమీప ప్రాంతమంతా కలించామని గ్రామస్తులు తెలిపారు. పులులను చూసిన మహిళ మా త్రం కచ్చితంగా పులేనని తమ అత్తగారు తాను చూసానని చెబుతున్నారు. స్థానికులు మాత్రం గారించారు. ఈ విషయాన్ని అటవీ అధికారులకు సమాచారం ఇచ్చామని సర్పంచ్ సింగంపల్లి రాజేశ్వరి తెలిపారు. ఈ సమాచారం మంలంలో శరవేగంగా వ్యాపించి భారీ చర్చకు దారితీసింది. బుధవారం నాటికి పూర్తి సమాచారం తెలుస్తుంది.

# మర్దన చేస్తాడు.. మెల్లగా చైన్లు లాగేస్తాడు!



**విజయనగరం (ప్రభాత వార్త) :**
సెలూన్ దుకాణానికి వచ్చే వ్యక్తులకు మర్దన, కటింగ్ చేస్తూ వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్న వ్యక్తిని విజయనగరం ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు వివరాలను సీఐ బి.వెంకట్రావు వెల్లడించారు. గంట్యాడ మండలం జగ్గాపురం ప్రాంతానికి చెందిన బి.శ్రీను అనే వ్యక్తి విజయనగరంలోని ఆర్టీసీ కాలనీలో సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఆయన తన సెలూన్‌కి వచ్చే వ్యక్తులకు మర్దన, కటింగ్ చేస్తూ నెమ్మదిగా బంగారు ఆభరణాలను దొంగిలించడం అలవాటు చేసుకున్నాడు. అయితే, బాధితుల్లో చాలామంది ఆ వస్తువులు ఎక్కడో పడిపోయి ఉంటాయని భావించేవారు. కానీ, ఇటీవల ఓ వ్యక్తి సెలూన్ షాప్ దగ్గర తన బంగారు వస్తువు పోయినట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేయగా శ్రీను నేరం అంగీకరించాడు. నిందితుడి నుంచి రెండు తులాల బంగారు చైన్‌లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

# విజయవంతమైన దివ్యాంగుల వైద్య శిబిరం



**రామభద్రపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోగల భవిత సెంటర్లో రామభద్రపురం, బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాల పరిధిలో గల 1 నుండి18 సంవత్సరాలలోపు ప్రత్యేక అవసరాలగల పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు వైద్య నిర్ధారణ శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎస్ సూర్యారావు తెలిపారు ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకారణాలతో పాటు రవాణా, ఎస్కార్ట్, స్టైఫండ్ వంటి సౌకర్యాలు సమగ్ర శిక్ష ద్వారా అందిస్తుందని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా దివ్యాంగులకు సేవలు అందుతున్నాయని వినియోగించుకోవాలని తెలిపారు. ఈవైద్య శిబిరంలో డా.ఆశ కృష్ణన్, డా.నేతాజీ, యామిని వైద్య పరీక్షలు చేశారు. వైద్యపరీక్షలలో 40 ట్రైసైకిల్స్,35 వీల్ చైర్స్ 50 మందికి వినికిడి ఎంత్రాలు 120 మందికి బస్ పాస్ లకు ఎంపిక చేశారు ఈ శిబిరానికి జిల్లా సహిత విద్యా సహాయ సమన్వయకర్త భారతి,ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావు,సునీల్, కళ, బాడంగి, బొబ్బిలి రామభద్రపురం ఐఈఆర్పీలు, దివ్యాంగులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఆర్‌బీకేల్లో అందుబాటులో ఎరువులు, విత్తనాలు



**పాచిపెంట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో పాచిపెంట కోటికి పెంట రైతు భరోసా కేంద్రంలో సోమవారం వ్యవసాయ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న పంటలు ఇదిగా విరివిగా పండిస్తున్నారని వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, యూరియా, పోటాష్, డిఎపి, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంటకాలం మొత్తానికి సుమారు 450 టన్నుల యూరియా 150 టన్నుల డిఏపి 70 టన్నుల పటాస్ ఎరువు అవసరం కాగా ఈ సీజన్లో ఇప్పటివరకు 130 టన్నుల యూరియా 60 టన్నుల డిఏపి 25 టన్నుల పొటాష్ ఎరువు అందుబాటులో ఉందని కర్రివలస, పాచిపెంట, మాతుమూరు, కేసలి, కోటికపెంట గురువునాయుడుపేట, రాయిగుడ్డివలస, పాంచాలి రైతు భరోసా కేంద్రాలలో యూరియా, డిఎపి ఎరువులను సిద్ధంగా ఉంచడం జరిగిందని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. విత్తనాలు వివరాలు గిరిజన రైతులకు 90 శాతం సాధారణ రైతులకు 40% రాయితీపై వరి పంట కోసే ముందు చల్లుకోవడానికి అనువైన అపరాలు అన్ని రైతు భరోసాకేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయని ప్రస్తుతం 26 క్వింటాళ్ల మినుములు పి యు 31 రకం అందుబాటులో ఉందని ఈ రకానికి ఎలాంటి పల్లాకు తెగులు రాకుండా అధిక దిగుబడినిచ్చే రకమని అలాగే 10 క్వింటాళ్ల ఐపిఎం 214 పెసలు అందుబాటులో ఉన్నాయని ఇది కూడా పల్లాకు తెగులు తట్టుకొని అది కాదు నిచ్చే నాణ్యమైన రకమని వ్యవసాయ అధికారి తెలిపారు పాచిపెంట కోటిక పెంట రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల నిల్వలను పరిశీలించారు అలాగే మొక్కజొన్నకు పొటాష్ ఎరువు 20 కిలోలు విత్తిన వెంటనే యూరియా మరియు డిఎపితో కలిపి వేసుకోవాలని రైతులకు తెలియజేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిందాల్ విద్యార్థులు



**కొత్తవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
విజయనగరం జిల్లాలో కొప్పెర్లలో జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ అండర్-14,17 విభాగాల్లో ఓపి జిందాల్ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా అండర్ -14లో బాలికల విభాగంలో పి.వనప్రియ, వి.గీతక, బాలుర విభాగంలో జె.నరేష్ ఎంపికయ్యారు. అలాగే అండర్ -17 బాలికల విభాగంలో బి.స్రవంతి, ఎల్.సుస్మిత, బాలుర విభాగంలో ఎస్.రోహిత్‌కుమార్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.వి రమణ తెలియజేశారు. పాఠశాల నుంచి ఎంపికై విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పాఠశాల పిఇటిలు అప్పలనాయుడు, సంధ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.ఎస్.ఎస్ విశ్వనాథం, సెక్రటరీ దినేష్‌వర్మ, ఉప సెక్రటరీ గోపాల కృష్ణ ఎంతగానో అభినందించారు.

# రాష్ట్రంలో అధ్వాన్నంగా వైసీపీ ప్రభుత్వ పాలన

**- మాజీ మంత్రి పతివాడ విమర్శ**



**నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన అధ్వాన్నంగా ఉందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు విమర్శించారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని 7వ వార్డులో ఆ పార్టీ నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి పతివాడతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనా తీరుపై ఆరా తీశారు. పాలనలో లొసుగులను సమీక్షించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ముద్రించిన పార్మేట్‌లో నమోదు చేసి పార్టీ అధిష్టానానికి పంపించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులు మచ్చుకైనా కానరావడం లేదని అన్నారు. ఈవిషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పుచెప్పేందుకు సన్నద్ధంగా ఉన్నారని పతివాడ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పార్టీ నగర పంచాయితీ అధ్యక్షురాలు లీలావతితో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లాకార్యదర్శి లెంక అప్పలనాయుడు,పతివాడ తమ్మినాయుడు, తెలుగు యువత నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి),ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,సీనియర్ నాయకులు బయిరెడ్డి నాగేశ్వరరావు,కలిశెట్టి కన్నంనాయుడు, రెడ్డి వేణు,పార్టీ పద్మశాలి విభాగం జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు,బయిరెడ్డి కళ్యాణ్,రాజగిరి వాసు, కౌన్సిలర్ ముడిమంచి లక్ష్మి, మహిళా నాయకురాలు పొడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలి



**గంట్యాడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలని గంట్యాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడ లో గల ఎస్సీకాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అస్తవ్యస్థ పరిపాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఎడపెడ ధరలు పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సు ఛార్జీలు విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరగాయని పేద మధ్యతరగతి ప్రజలు పెరిగిన చార్జీలు కట్టలేక అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బూడి అప్పలనాయుడు, అల్లు విజయకుమార్, కె.పి.నాయుడు, గణపతిరావు, సత్యనారాయణ, శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

# పల్లెల సర్వతోముఖాభివృద్ధికి సమిష్టి ప్రణాళిక



**గరివిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సమిష్టి ప్రణాళిక రూపకల్పన చేయాలని ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక రూపకల్పనకై ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ, డ్వాక్రా సంఘం ప్రతినిధులు, ఇతర అధికార సిబ్బంది, సామాజిక కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణలో ఎంపిపి మీసాల, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావులు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఆయా గ్రామాభివృద్ధిని కాంక్షించే వ్యక్తులకు సూచించారు. మౌళిక వసతులు, తాగునీరు, సాగునీరు, రహదారిలతో పాటు గ్రామ అవసరాలుకి ఇప్పటి నుంచే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామ అవసరాలు, అభివృద్ధి ప్రణాళిక నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామన్నారు. ప్రతీ పౌరుడు తమ జన్మభూమి అభివృద్ధిలో భాగస్వాములయ్యే దిశగా నవ్య నూతన సూచనలు చేయాలన్నారు. అభివృద్ధితో పల్లెలు పురోగమించాలన్న ఆశయం, ఆకాంక్షతో ప్రతీ వ్యక్తి కన్న నేల తల్లికి న్యాయం చేసే దిశగా సూచనలు ఇవ్వాలని వాకాడ, మీసాల కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె భాస్కరరావు, వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, మాజీ ఎఎంసి ఛైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యంగా పాలన : ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గడగడపకు కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం 15వ సచివాలయం 29 వార్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సోదరులు వేనుగోపాలనాయుడు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకటమురళీకృష్ణ రావు తదిరులు కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు తదిరులు పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా వైఎస్‌ఆర్ పార్టీ పాలన సాగిస్తుందన్నారు. ముస్లింలకు ఉన్న సమస్యలపై మీరు చొరవ తీసుకొని పరిస్కారించాలని పలువురు కోరారు. ఎమ్మెల్యే, చైర్మన్లుకు వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యుడు ఖాన్, ముస్లిం పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులే దేశానికి వెన్నుముక



**శృంగవరపుకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
శృంగవరపుకోట. రైతులే దేశానికి వెన్నుముక అని, రైతు లేనిదే రాజ్యం లేదని టీడీపీ పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎం.శ్రీభరత్ తెలిపారు. మంగళవారం ఎస్.కోటలో ఆకులడిపో వద్ద ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో రైతు చైతన్య స్రవంతి కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఖ్య అతిథిగా శ్రీభరత్ పాల్గొని మాట్లాడుతూ రైతు పట్ల ఎంతో అంకితభావంతో వారి శ్రేయస్సు, సంక్షేమం కోసం తానా ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించండం శుభదిన మన్నారు. మన తెలుగుజాతి అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడ స్థిర పడినవారు కేవలం మన తెలుగు వారి కోసం అనేక సేవా కార్యక్రమాలుతో పాటు ముఖ్యంగా రైతుల సంక్షేమంకోసం తానా సంఘం పాటుపడడం సంతోషకరమన్నారు.తానా సంఘం అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాలలో ఆనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించించేమన్నారు. తానా సంఘం వ్యవస్థాపకులు వెంకటరమణ మాట్లాడుతూ తానా సంఘం ఏర్పాటు చేసి 46సంవత్సరాలు అయిందని అమెరికాలో ప్రస్తుతం తానా సంఘంలో 72వేల మంది సభ్యులు ఉన్నారన్నారు. తానా సంఘం సభ్యులు,ఎస్ కోట నియోజకవర్గ నివాసి,గొంపకృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళగా నాజన్మ భూమి ప్రాంతం మైన ఎస్.కోట నియోజకవర్గానికి తానా సంఘం ఆధ్వర్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు,విధ్యార్దులకు స్కాలర్ షిప్,సైకిళ్ల పంపిణీ, అలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిద్దామని ఒక సంకల్పంతో ఈకార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున రైతులు,టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను మోసం చేసిన వ్యక్తి అరెస్టు!



**గరుగుబిల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
వివాహం చేసుకుంటానని మహిళలను మోసం చేసిన వ్యక్తిని మంగళవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఎస్ఐ ఎం.రాజేష్ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని చినగుడబ గ్రామానికి ఓ మహిళను ప్రేమించి పెళ్లికి నిరాకరించడాన్ని నిందితురాలు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పాలకొండ ఎస్.డి.పి.ఒ జి.వి కృష్ణారావు విచారణ జరిపి, ప్రాథమిక ఆదారాల మేరకు కేసు నమోదు చేయడంతో పాటు పిళ్లా వెంకటనాయుడును పార్వతీపుర మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరు పరచనున్నాని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# మైనర్ వ్యక్తులకు వాహనం ఇస్తే కఠిన చర్యలు



**రామభద్రపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ సురేంద్ర నాయుడు అన్నారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు సమక్షంలో వాహనాలు నడిపే మైనర్ వ్యక్తులు కి కౌన్సెలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వ్యక్తులు వాహనాలు నడిపిన లేదా వాహనం ఇచ్చిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాలు అందరికీ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వేగంగా నడిపే వారికి కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
బుధవారం, 14 డిసెంబర్ 2022

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**- నెల్లిమర్ల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి విచ్చేస్తున్న సీఎం**



**విజయనగరం (ప్రభాత వార్త) :**
నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం జిల్లాకు విచ్చేస్తున్నారు. ఈ క్రమంలో దాకమర్రిలోని రఘు ఇంజనీరింగ్ కళాశాలలో వివాహ వేదిక, కళాశాల ప్రాంగణానికి ఎదురుగా ఉన్న ఎన్.సి.సి. మైదానంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విశాఖపట్నం, అక్కడ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా రఘు ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఎన్.సి.సి. మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి కాన్వాయ్ ద్వారా కళాశాల లోపల ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ వేదిక వద్దకు చేరుకుంటారు. ఈమేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నారు. వీఐపీలు వేదిక వద్దకు చేరుకొనేందుకు రఘు ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేటు నుంచి ప్రవేశం కల్పించగా, ఇతరులకు మోపాడ రోడ్డు నుంచి ప్రవేశం కల్పించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కళాశాల సమీపంలో బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం కళాశాల ప్రాంగణంలో, హెలీప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, సీపీ సీహెచ్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. అధికారులకు, సిబ్బందికి ఏర్పాట్లకు సంబంధించిన సూచనలు చేశారు.

# కేటాయించిన చెత్త బుట్టల్లో చెత్త వేయాలి!

**- నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములునాయుడు**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
నగరంలో ఇంటింటి చెత్తసేకరణలో భాగంగా ప్రతీ ఇంటికి అందించిన తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకరమైన చెత్త డస్ట్‌బిన్‌ల్లో వేర్వేరుగా చెత్త వేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు కోరారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు మేరకు తడిచెత్త, పొడిచెత్తపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు వేర్వేరుగా చెత్తను అందించాలని కోరారు. ముఖ్యంగా మూడు బుట్టల్లో తడిచెత్త బుట్టలో ఎంగిలి మెతుకులు, కుళ్లినపండ్లు, ఆకులు, కూరగాయలు వేయాలన్నారు. పొడిచెత్త బుట్టలో కాగితం రేపర్లు, వాటర్‌బాటిల్స్, చెక్కలు, ప్రమాదకరమైన చెత్త బుట్టలో నాప్కిన్స్, గ్లౌజులు, కాటన్ సిరంజిలు వేయాలన్నారు. నగరంలోని అన్నివార్డుల్లో ఈ విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ, కర్రోతు రవిశేఖర్‌నాయుడు పాల్గొన్నారు.

# పాలవలసలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గుర్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలో పాలవలస గ్రామంలో మంగళవారం పాస్టర్ సల్మాన్ రాజు, హనీ ఆధ్వర్యంలో పాస్టర్ పేలోఫిష్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ, దయ, జాలి, కరుణ కలిగిన కరుణామూర్తి ప్రభువైన యేసుక్రీస్తు జన్మదిన జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన క్రిస్మస్ కేకులు కట్ చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బి. శ్రీనివాసరావు, రమణమ్మ, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రిస్టియన్స్ సోదరి సోదరీమణులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కేసులు తక్షణ పరిష్కారం : అడిషనల్ ఎస్పీ



**సాలూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
సాలూరు పరిధిలో ఉన్న పోలీస్, ఎస్ఇబి అధికారులు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను డిస్పోజ్ చేయాలని, సారా కేసులలో స్వాధీనం చేసుకున్న నాటుసారాను ధ్వంసం చేసి పారబోయాలని జిల్లా ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ దిలిప్ కిరణ్ ఆదేశించారు. ఆయన స్థానిక రూరల్ సి.ఐ. కార్యాలయంలో టౌన్, రూరల్, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కేసుల్లో పట్టుబడిన సీజ్ చేసిన వాహనాల వివరాలను అడిగి వాటిని వెంటనే వేలం వేయ వలసిందిగా చెప్పారు. అదేవిధంగా సారా కేసుల్లో పట్టు బడిన నాటుసార ను వెంటనే ధ్వంసం చేయాలని అలాగే ఎక్సైజ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ పాపారావు, రూరల్ ఎస్.ఐ.ప్రయోగమూర్తి పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా ఏపీఈపీడీసీఎల్ ఎంప్లాయిస్**

# కో-ఆపరేటివ్ క్రెడిట్‌సొసైటీ ఎన్నిక



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
నగరంలోని శ్రీ వెంకటేశ్వర ఏపీఈపీడీసీఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడుగా పి.రామునాయుడు, ఉపాధ్యక్షుడుగా జి.అప్పలనాయుడు, కార్యదర్శిగా బి.కూర్మరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ.రవి, డైరెక్టర్లుగా ఎస్.మురళి, ఎన్.రమణ, ఎన్.పైడిరాజు, కె.రాజశేఖర్, జి.అప్పలసూరి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పూర్వ జిల్లా సహకార అధికారి డి.ఆర్.ఎస్ ప్రసాద్ వ్యవహరించారు. సొసైటీ కొత్తపాలక వర్గం ఎన్నుకోవడంలో ప్రసాద్‌తో పాటు సొసైటీ పూర్వ అధ్యక్షురాలు శ్రీదేవి ప్రధాన బాధ్యత వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షుడు రామునాయుడు మాట్లాడుతూ సొసైటీకి ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నుకోవడానికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించారని అన్నారు. సొసైటీ అభివృద్ధికి, సభ్యులకు మెరుగైన సేవలు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.

## ప్రజలకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయండి



పాచిపెంట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజలు అవసరాలను తెలుసుకొని ప్రజలను భాగస్వాముల చేసి అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ సభలు నిర్వహించి ప్రణాళికలు తయారు చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ కొర్ర జన్ని సింహాచలం అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో సర్పంచులు సచివాలయం సిబ్బందికు గ్రామస్థాయిలో గల ఉద్యోగులు మండల స్థాయి అధికారులకు 13 14 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల ఎంపీపీ ప్రమీల ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో ముందుగా జరుగుతున్న సమావేశాలకు ప్రజలను భాగస్వాములుగా చేయాలని ఎంపీపీ అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి హయంలో గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందెందుకు బాటలు వేస్తున్నారని ప్రతి చిన్న విషయాన్ని ప్రజల ముందు కు తీసుకెళ్లి ప్రజల్ని స భాగస్వామ్యులు చేయాలని కోరారు. శిక్షణ తరగతులు మంగళవారము కొనసాగించినున్నట్టు ఎంపీడీవో లక్ష్మీ కాంత్ తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షులు కోరిపిల్లి రవీంద్ర మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు టు నారాయణమ్మ లు పాల్గొన్నారు.

## భూ రీసర్వేపై శిక్షణ



శృంగవరపుకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : భూ రీసర్వేపై శిక్షణా కార్యక్రమంను ఎస్.కోటలోని ఎరుకమ్మ పేరంటాల కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్. సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూరీసర్వేలో ఎటువంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. భూయజమానులకు సమగ్రమైన భూహక్కులను కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ కోట నియోజకవర్గంలో అయిదు మండలాలు నుంచి రెవెన్యూ అధికారులు, సర్వేర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆ

## 187 జీవోని తక్షణమే సవరించాలి!




గరివిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఉపాధ్యాయులు బదిలీల జి.వో 187ని తక్షణమే సవరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు నవంబర్ జీతాలు చెల్లించాలని ఎపిటిఎఫ్ జిల్లా అద్యక్షుడు డి.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షుడు మీసాల వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం గరివిడిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం గరివిడిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నవంబర్ నెల జీతాలు డిసెంబర్ 13వ తేదీ వచ్చినా కొన్ని జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఖాతాల్లో జమ కాకపోవడం దారుణమన్నారు. టీచర్స్ బదిలీల్లో ఖాళీలు అన్ని చూపాలన్నారు. ఏ ఖాళీని బ్లాక్ చేయకూడదని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను 1998, 2008 డిఎస్సీ వారితో నియామకం చేయాలని వారు కోరారు. జి.వో 187పై అనేక సందేహాలు ఉన్న నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలన్నారు. డిఇఒ ఫామ్‌లో ఉన్న ఉపాధ్యాయులు పదోన్నతికి అంగీకారం తెలిపిన టీచర్లు బదిలీలలో దరఖాస్తు చేసుకోవడంపై స్పష్టత లేకపోవడం విచారకరమన్నారు. విలీనం అయిన పాఠశాలల ఉపాధ్యాయులకే కాకుండా డైట్ పాఠశాలల నుంచి బలవంతంగా పంపిస్తున్న అందరి ఉపాధ్యాయులకు ప్రత్యేక పాయింట్లు ఇవ్వాలని ఈశ్వరరావు, వెంకటరమణలు కోరారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించడంపై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎన్.సూర్య నారాయణ, ఇతర ఎపిటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### – ఆర్‌డిఓ హేమలత



గరుగుబిల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యమును సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలని పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత అన్నారు మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ.మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి మధ్యవర్తులు ప్రమేయము లేకుండా రైస్ మిల్లులకు నేరుగా పంపించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగడి విజయభారతికి సూచించారు. రైతులకు ఎటువంటిఇబ్బందులు లేకుండా దాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ పరిశీలనలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ. మహేశ్వరరావు (మహేష్) వ్యవసాయ శాఖ అధికారిని విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

## కనిమెట్ట గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



పూసపాటిరేగ, డిసెంబర్ 13 ప్రభాతవార్త : పూసపాటిరేగ మండలంలోని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కనిమెట్ట గ్రామంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే ప్రచార కార్యక్రమం నిర్వహించారు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మహంతి శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపానం పూర్తిగా నిషేధం చేస్తామన్న ముఖ్యమంత్రి పల్లె పల్లెలోనూ బెల్ట్ షాపుల ద్వారా మద్యపానం ఏరులై పారిస్తున్నారని తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో కనిమెట్ట సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు మాజీ సర్పంచ్ జోగులు చందక ఆనంద్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే



కొత్తవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త : అందరి సహకారంతోనే రాష్ట్రంలో మళ్లీ అధికారం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలసలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్. కోట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తైనాల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలనపై గ్రామాల్లో శత శాతం సంతృప్తిని ప్రజలు తెలియజేయడం సంతోషదాయకమన్నారు. 134రోజులుగా నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమం విజయవంతంగా సాగుతుందంటే అదంతా జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా అవినీతి రహిత పరిపాలన చేస్తూ ఆదర్శవంతంగా జగన్ నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిన్నరామనాయుడు, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు బాబు, ఎంపీపీలు నీలం శెట్టి గోపమ్మ, గేదెల శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, జడ్పిటిసిలు గొర్లె సరియు, ఎస్ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, ముమ్ములూరి జగన్నాథం, ఒబ్బిన నాయుడు, కురాకుల సూర్యారావు,వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, కర్రి శ్రీను, అడపా ఈశ్వర రావు, గేదెల వెంకటరావు, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకొర బస్సులు.. ప్రయాణీకుల అవస్థలు..!



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : విజయనగరం బస్సు స్టేషన్ పరిధిలో తగినన్ని బస్సులు లేకపోవడంతో ప్రయాణీకులు అనేక అవస్థలు పడుతున్నారు. అరకొర బస్సులతో ప్రయాణీకులు ప్రయాణాలు సాగించలేక నరకయాతనలు అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులు నడపకపోవడంతో నానా తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే పల్లె వెలుగు సర్వీసులను గణనీయంగా తగ్గించడంతో గ్రామీణ ప్రాంత ప్రయాణీకులు పడరాని పాట్లు పడుతున్నారు. బస్సు స్టేషన్ పరిధిలో మొత్తం 122 బస్సులు ఉన్నాయి. రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతీ గ్రామానికి బస్సుసౌకర్యం కల్పిస్తున్నామని చెబుతున్న అధికారులు ప్రయాణీకులకు అవసరాలకు అనుగుణంగా బస్సులు నడపడం లేదు. ప్రస్తుతం విజయనగరం బస్సుస్టేషన్ పరిధిలో కేవలం 36 ఆర్టీసీ పల్లెవెలుగులు, 38 అద్దె పల్లెవెలుగు సర్వీసులు మాత్రమే నడుపుతున్నారు. అదేవిధంగా 13 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, ఐదు సూపర్ లగ్జరీ, 14అల్ట్రాసర్వీసులు, 2 అల్ట్రా పల్లెవెలుగులు 11 మెట్రో సర్వీసులు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే అనేక పల్లె వెలుగు సర్వీసులను రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రయాణీకులు, విద్యార్థులు బస్సుస్టేషన్‌లో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ఆయా ప్రాంతాలకు వెళ్ళే పల్లెవెలుగు బస్సులు ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఫుట్‌పాత్ ప్రయాణాలు సాగిస్తూ ప్రమాదకరమైన పరిస్థితులు కూడా ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితికి చరమగీతం పాడి కొత్తబస్సులు వేయాల్సిన ఆర్టీసీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తరువాత కొత్తబస్సులు కొనుగోలుపై పెద్దగా దృష్టిసారించలేదు. ఈ కారణంగా ప్రస్తుతం ఉన్న బస్సులనే నడుపుతూ ప్రయాణీకులకు నరకం చూపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడపాలని పలువురు కోరుతున్నారు.

## డయేరియాతో వృద్ధుడి మృతి



గంట్యాడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని కీర్తిబర్తీ గ్రామంలో అతిసారం విజృంభించింది. దీంతో మంగళవారం చికిత్స పొందుతూ రఘుమండ అప్పలనాయుడు (68) మృతి చెందాడు. గ్రామంలో సుమారు పది మంది వరకు ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ అప్పలనాయుడు వివరణ కోరగా గ్రామంలో పారి శుధ్య పనులు విస్తృతంగా చేయించమని ఎక్కడ అపరిశుద్ధ్యం లేకున్నా చేసామని అన్నారు. అప్రమత్తమైన గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేష్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అతిసార లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాచి చల్లార్చిన నీళ్ల తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఔత్సాహిక వ్యాపారవేత్తలతో సమావేశం



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : విజయనగరం ఆర్టీసీ డిపోలో ఔత్సాహిక వ్యాపారవేత్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. విజయనగరం మన్యం జిల్లాలకు సంబంధించి ఆర్టీసీకి చెందిన 11 ఖాళీ స్థలాలను 15 సంవత్సరాలు అద్దెప్రాతిపదికన ఇచ్చేందుకు నిర్ణయించారు. గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, కొత్తవలస, ఎస్.కోట, గజపతి నగరం స్టేషన్‌లో విలువైన స్థలాల 15 సంవత్సరాలు పాటు వ్యాపారాల నిమిత్తం అద్దెప్రాతిపదికన ఇస్తారు. ఈ మేరకు విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్.రవికుమార్ అధ్యక్షతన ఔత్సాహిక వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 27 మంది ఔత్సాహిక వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆర్టీసీ సిఇడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వెంకటరాజు, డిప్యూటీ సిటిఎం ఓఅండ్‌సి, విజయనగరం మన్యం డిపిటిఒలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హాయాంలో అభివృద్ధి ఏదీ?

### – మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



గజపతినగరం, డిసెంబరు 13 ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటు పడిందని మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆరోపించారు. మండలంలోని మరుపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అప్పలనాయుడుతో పాటు పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించారు. ప్రజలను కలిసి ప్రభుత్వ పాలనా తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నాయకులు దోచుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఓటుతో ప్రజలు వైసిపి నాయకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్‌పిటిసి బండారు బాలాజీ,టిడిపి రాష్ట్ర నాయకుడు పివి గోపాలరాజు,పార్టీ నాయకులు గుంట్రోతు గోవింద, లక్ష్మణుడు, వైకుంఠం ప్రదీప్‌కుమార్,చందు, రుంకాన అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వంగర హైస్కూల్లో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



వంగర, డిసెంబర్ 13 ప్రభాతవార్త : వంగర జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో ఎంఈఓ వై.దుర్గారావు, హెచ్ఎం రమణమ్మ పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల మెటీరియల్ ను పరిశీలించారు. ఐదు అంశాల లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులు వివరాలను వారు వెల్లడించారు. ఐదు అంశాలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వంగర హై స్కూల్ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాల నుండి వచ్చిన హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ స్థాయి మహిళా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక



పాలకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త : డాక్టర్ అంబేద్కర్ యూనియర్సిటీ ఎచ్చెర్ల సూచనల మేరకు యూనివర్సిటీ స్థాయి అంతర్‌కళాశాలల మహిళా కబడ్డీ టీం ఎంపిక కార్యక్రమం స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగింది. మంగళవారం ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ పిడిలు ఎం.శ్రీనివాసరావు, ఎ.భాస్కరరావులు ముఖ్య అతిథులుగా హాజరై ఇతర కళాశాలలకు చెందిన వ్యాయమ అధ్యాపకుల సహకారంతో కబడ్డీ క్రీడాకారుణిల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జనార్ధననాయుడు మాట్లాడుతూ ఇటువంటి క్రీడా పోటీలు విద్యార్థుల క్రీడా నైపుణ్యతను, ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పోటీలో ఎంపికైన క్రీడాకారిణిలు అంబేద్కర్ యూనివర్సిటీ తరపున తమిళనాడులోని ఎఎంఐటి యూనివర్సిటీలో ఈనెల 21, 24 మధ్య జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల్లో పాల్గొనున్నారని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## క్షయ రోగులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ భారీ సహాయం



విజయనగరం (ప్రభాత వార్త) : జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనలో పెద్ద ఎత్తున సహాయం అందించేందుకు ప్రముఖ ఔషధ ఉత్పత్తుల సంస్థ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ముందుకొచ్చింది. దేశంలో క్షయవ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 300 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారం అందించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి రూ.12.60 లక్షలను విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఆరు నెలలపాటు 300 మంది రోగులకు ఫుడ్ బాస్కెట్‌లు అందజేసేందుకు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ విభాగానికి రూ.12.60 లక్షలు చెక్కు రూపంలో అందజేసింది. ఈ మేరకు సంస్థ ఎం.డి. కె.నిత్యానందరెడ్డి తరపున చెక్కును అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి అందజేశారు. ఆరు నెలల పాటు ఒక్కో రోగికి పౌష్టికాహారం సరఫరా కోసం రూ.4200 ఖర్చు చేసేందుకు వీలుగా ఈ సహాయం అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు వివరించారు. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రోగులకు పౌష్టికాహారం సరఫరాలో పెద్ద ఎత్తున విరాళం అందించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు జిల్లా కలెక్టర్ సూర్యకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధులకు సేవ చేయండి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం (ప్రభాత వార్త) : వృద్ధులను ఆదరించాలని, వారిని గౌరవించి సేవ చేయాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చెప్పారు. ద్వారపూడి గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరికి వృద్ధాప్యం తప్పదని, అలాంటి వృద్ధులకు సహాయం చేయడంలో అంతా తోడ్పాటునందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రవీణ్‌కుమార్, జామి కృష్ణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

### ఓవర్‌టైమ్ డ్యూటీ చేసిన ఉద్యోగులకు

## ఓవర్‌టైమ్ అమౌంట్ ఇవ్వాలి



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : విజయనగరం డిపో పరిధిలో ఓవర్‌టైమ్ డ్యూటీ చేసిన ఉద్యోగులకు ఓవర్‌టైమ్ అమౌంట్ ఇవ్వాలని ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.జి.రాఫిల్ కోరారు. ఓవర్‌డ్యూటీ చేసిన ఉద్యోగులకు ఓవర్‌టైమ్ అమౌంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఓవర్‌టైమ్ షెడ్యూల్స్ మార్పు చేసి సింగిల్ డ్యూటీగా గాని, రెస్ట్‌ఆఫ్ డ్యూటీగా గాని మార్పు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ నుంచి సిక్‌లో ఉన్న ఉద్యోగులకు సిక్‌కు సంబంధించిన జీతం ఇవ్వలేదని, వెంటనే సిక్‌లీవ్ జీతం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.ఎస్.రాములు, డిపో అధ్యక్షుడు బి.రామారావు, డిపో కార్యదర్శి కె.చంద్రమౌళి, డిపో కోశాధికారి జి.వి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఏపీ ఏన్జీవోల తాలూకా యూనిట్ ఎన్నిక



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఏపీ ఏన్జీవో సంఘం విజయనగరం తాలూకా యూనిట్ ఎన్నిక మంగళ వారం ప్రశాంతంగా జరిగింది. ఈ సంఘం అధ్యక్షుడుగా కె.రామరాజు, అసోసియేట్ అధ్యక్షుడుగా వి.వి.ఆర్.ఎం.రాజు, ఉపాధ్యక్షులుగా ఎ.కనకరాజు, ఎ.అచ్యుతరావు, కె.ధనుంజయ, ఎన్.రాంబాబు, కార్యదర్శిగా జి.పైడిరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా పి.రామకృష్ణ, పి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, కె.సదాశివం, కె.చంద్ర కిరణ్, పి.శ్రీస్వప్న, కోశాధికారిగా సి.హెచ్.అప్పలనాయుడు ఎన్నికయ్యారు.

## ఆహ్లాదకరంగా జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్



విజయనగరం (ప్రభాత వార్త) : యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అభిమానంతో ఖర్చుకు వెనకాడకుండా ఆయన పుట్టిన రోజు సందర్భంగా యువతలో క్రీడా స్ఫూర్తి నింపుతూ మహత్తరమైన జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ భావన దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో ఎంతో ఆనందం ఆహ్లాదకరంగా కొనసాగుతున్న జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడాకారులలో ఉత్తేజాన్ని నింపి క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని సూచించారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో ఒక మహిళ క్రికెట్ టోర్న మెంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో 14 టీంలు మధ్య ఏడు మ్యాచ్‌లు నిర్వహించగా ఈ మ్యాచ్‌లలో గెలుపొందిన టీంలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందించారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

### – పదోన్నతిపై వెళ్లిన వరలక్ష్మికి ఘనసన్మానం



వీరఘట్టం, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఉద్యోగ బాధ్యతల్లో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని అదే ఉద్యోగికి చిర స్థాయిగా నిలిచిపోతాయని వైద్యాధికారులు డాక్టర్ జి.ప్రదీప్‌కుమార్, డాక్టర్ ఉమా మహేశ్వరిలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఎన్ఎంగా పని చేసి హెచ్‌విగా పదోన్నతిపై సరుబుజ్జిలి పిహెచ్‌సికి బదిలీపై వెళ్లి ఆదే వరలక్ష్మిని ఘనంగా సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యోగ నిర్వహణలో పదోన్నతులు, బదిలీలు, పదవీ విరమణలు సర్వసాధరణమేనని, పని చేసే కాలంలో ప్రజలకు ఏ విధంగా సేవ చేసామన్నదే ముఖ్యమన్నారు. దీన్ని ప్రతి ఒక్క ఉద్యోగి గమనించాలన్నారు. పేదవాళ్లకు నాణ్యమైన ఆధునిక వైద్యాన్ని ఇంటి ముంగిటనే అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని దీన్ని మనమంతా సద్వినియోగం చేసుకుని మన పిహెచ్‌సికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వరలక్ష్మికి దుశ్శాలువతో సత్కరించి మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వి ఓ.శాంతి కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్ఎన్ పార్వతి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్లంలో ధాన్యం... కళ్లల్లో దైన్యం



గార, డిసెంబర్ 13 ప్రభాతవార్త

రైతులు కష్టపడి పండించిన ధాన్యం కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. రైతు తమ శ్రమను పెట్టుబడి పెట్టి పండించిన పంట ప్రభుత్వం నుంచి స్పందన లేక ధాన్యం బస్తాలకు ఎత్తి నిల్వ చేస్తున్నారు. ఈలోగా పెట్టుబడి లేక కూలీలు చెల్లించలేని స్థితిలో ఉన్నారు. రైతుల కల్లాల వద్దకు వెళ్లి నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. మిల్లర్లు కూడా ధాన్యం కొనుగోలుకు వెనుకంజ వేస్తున్నారు. నాయకులు, అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## ఎంపీపీ నిధులతో మండపం నిర్మాణం



సోంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

సోంపేట మండలం మాకన్నపురం పంచాయతీ శారదాపురం గ్రామంలో స్మశాన వాటికలో మండపం నిర్మించుటకు ఎంపీపీ నిధులు ఐదులక్షలతో నిర్మాణం చేయుటకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన కొరికాన వీరాస్వామి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీపీతో సుండికి సర్పంచ్ శిలగాన భాస్కరరావు, బీఆర్సిపురం సర్పంచ్ బుద్దాన శ్రీకృష్ణ, బతకల సతీష్, పాపారావు, గజ్జి ఢిల్లీరావు, మతకల మోహనరావు, కోదండరాం, కృష్ణ, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొలువులు పేరుతో కేటుగాళ్ల ఘరానా మోసం

### – ఉద్యోగం పేరుతో రూ.21లక్షలు గోల్‌మాల్
### – రైల్వే ఉద్యోగం ఇప్పిస్తామంటూ యువకులకు టోకరా



కొత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

రైల్వే శాఖలో ఉద్యోగాలంటూ రూ.21 లక్షలకు నలుగురు యువకులు మోసపోయిన వైనం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తూరు మండలం కడుము గ్రామానికి చెందిన బూరాడ చక్రధర్, కొవ్వాడ ఢిల్లేశ్వరరావు, కొవ్వాడ పవన్, బూరాడ నాగరాజులు కాకినాడకు చెందిన ఎచ్చెర్ల వీర ఉషారాణి ఉదీనా ఠాగూర్, పక్కళ్ల అమిన్ లవకుమార్‌లైన కేటుగాళ్లకు రూ.21లక్షలకు బలైపోయారు. 2016లో బూరాడ చక్రధర్‌తో పాటు తన స్నేహితులకు పరిచయమైన కాకినాడ కేటుగాళ్లకు పరిచయమయ్యారు. అదే సమయంలో నలుగురు యువకులను రైల్వేశాఖలో గ్రూప్ డి కేటగిరి పోస్టుల్లో నియామకం చేస్తామని మాయమాటలతో నలుగురు యువకులను నమ్మ బలికారు. ఉద్యోగం వస్తుందన్న ఆశతో నలుగురు యువకులు తమ తల్లిదండ్రులతో విషయాన్ని తెలిపి ఉద్యోగం వస్తుందన్న ఆశతో పెద్ద మొత్తంలో కేటుగాళ్లకు డబ్బులు చెల్లించారు. బూరాడ చక్రధర్‌తో పాటు మిగిలిన ముగ్గురు యువకులు కేటుగాళ్లకు నగదు రూపంలో మరియు ఫోన్‌పే ద్వారా కలిసి దపదపాలుగా రూ.21లక్షలు ఇచ్చినట్లు బూరాడ చక్రధర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై గోవింద తెలిపారు. పెద్ద మొత్తంలో సొమ్ము తీసుకున్న కేటుగాళ్లు యువకులకు ఏమి చేయాలో ఏమి చెప్పాలో తెలియక తెలివిగా వ్యవహరించి నలుగురు యువకులకు 2022లో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. అపాయింట్‌మెంట్ లెటర్లు పట్టుకుని నలుగురు యువకులు కలకత్తా రైల్వే డిఆర్ఎం కార్యాలయానికి జాయినింగ్ కోసం వెళ్లగా సదరు రైల్వే కార్యాలయం వారు ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లని చెప్పడంతో నలుగురు యువకులు తెల్లమొహం వేసుకుని లబోదిబోమంటూ కేటుగాళ్ల చేతిలో మోసపోయామని అర్థమైంది. వెంటనే కాకినాడ గ్యాంగ్ ఎచ్చెర్ల వీర ఉషారాణి ఉదీనా ఠాగూర్‌లకు విషయాన్ని యువకులు తెల్పగా ఉద్యోగం రాకపోవడంతో డబ్బులు వాపసు ఇస్తామంటూ చెబుతూ కాలాన్ని వెళ్లదీస్తున్నారు తప్పా ఇంత వరకు మా డబ్బులు వాపసు ఇవ్వలేదు. చేసేదేమీ లేక సదరు యువకులు తరపున బూరాడ చక్రధర్ సోమవారం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. జరిగిన విషయాన్ని కొత్తూరు పోలీసులకు వివరించి అనంతరం ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ఘరానా మోసగాళ్లపై బుచ్చయ్యపేట తెర్లాం, శ్రీకాకుళం టుటౌన్ పోలీస్ స్టేషన్‌లలో ఇప్పటికే కేసులు నమోదైనట్లు కొత్తూరు ఎస్సై ఎం.గోవింద తెలిపారు. అలాగే ఎచ్చెర్ల వీర ఉషారాణి అలియాస్ ఉదీనా ఠాగూర్ అను ఆమె అంపోలు జైలులో ఉన్నట్లు ఎస్సై గోవింద తెలిపారు. బూరాడ చక్రధర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై మురపాక గోవింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకర్లకు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



జలుమూరు/నరసన్నపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

నరసన్నపేట మండలంలోని యారబాడు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మహాత్మాగాంధీ విగ్రహాన్ని మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్య ప్రగతికి పునాది అని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ఒక మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు అభివృద్ధి చేసే దిశగా స్థానికులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థిగా చదువుకుని ఆర్థికంగా స్థిరపడిన ఉరిటి గోవర్ధనరావు 11వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ మాట్లాడుతూ స్థానికులు ముందుకు వచ్చి వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం పట్ల స్వాగతించవల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి చింతల రామారావు, స్థానిక ఎంపిటిసి సురవరపు పాపినాయుడు, సర్పంచ్ యాబాజి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఎఎ భూషణరావు, అసిరినాయుడు, కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ విజేతలు



మందస, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

మండలంలో హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను మండల విద్యాశాఖాధికారి మద్రిపాటి లక్ష్మణరావు విజయవంతంగా ప్రారంభించారు. మండల స్థాయిలో జరిగే ఈ పోటీలను అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. ఈ పోటీలలో ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, కెజీబివై విద్యార్థులు పాల్గొన్నారు. జిఆర్‌పురం, హరిపురం, బహడపల్లి, కెజిబివై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారని మండల విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళిదేవికి విరాళం

సారవకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

శ్రీకాకుళంకు చెందిన బెన్న కాలేశ్వరరావు, పుష్పలత దంపతులు సారవకోట శ్రీఉజ్జయినీ మహంకాళిదేవి ఆలయ అభివృద్ధి కోసం మంగళవారం సారవకోట మాజీ సర్పంచ్ డోకి భానుమతి సూర్యంకు రూ.5వేలు విరాళం అందించారు. చిన్న కిట్టాలపాడుకు చెందిన యర్నాగుల రవి ద్వారా అందించారు.

### తెలుగుజాతి శ్రేయస్సు కోసం
## యుద్ధం చేయాల్సిన దుస్థితి దాపురించింది



పలాస, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

తెలుగుజాతి శ్రేయస్సు కోసం ప్రస్తుత పరిస్థితుల్లో ఓయుద్ధం చేయాల్సిన దుస్థితి దాపురిస్తోందని రాష్ట్ర తెలుగు యువశక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ అభిప్రాయపడ్డారు. పలాస నియోజకవర్గ కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ ఇప్పటికే పోరాటం చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాధ్ తనను చంపేస్తాననే బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. జగన్ భజన బాగా చేసిన వారికి వారి పార్టీలో సుస్థిర స్థానం ఉంటుందని గ్రహించిన మంత్రి అప్పలరాజు విపక్షాలపై తిట్ల దండకం అందుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రధాని విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర హక్కుల కోసం మాట్లాడకుండా తనపై ఉన్న కేసులకు భయపడి సిఎం జగన్మోహన్‌రెడ్డి మౌనం దాల్చేసి ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కేసారని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ అధినేత ఆదేశిస్తే జగన్మోహన్‌రెడ్డిపై పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. గౌతు శిరీష మాట్లాడుతూ హామీలను విస్మరించిన ప్రభుత్వంపై ప్రజలంతా ఓసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్‌రెడ్డి తమ ఆస్తులను కాపాడుకునేందుకు బెయిల్ పొడిగించుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

## అచ్చెన్నాయుడును కలిసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

టెక్కలి నియోజకవర్గం శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును జిల్లాలోని పలు మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని సమస్యలపై చర్చించారు. ఈ మేరకు మండలంలోని కురుడు పంచాయతీ నాయకులుపలు సమస్యలను ఆయనకు వివరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పంచాయతీలో ఎప్పుడు చేపడుతున్నది దానిపై వివరించారు. ఆయనకు కలిసిన వారిలో నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు నర్సింగరావు, వాన భాస్కరరావు, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. అలాగే జలుమూరు మండలం చిన్న దూగానపంచాయతీకిచెందిన ముఖ్య నాయకులు, టెక్కలి నియోజకవర్గం పంచాయతీకి చెందిన ముఖ్య నాయకులు, చీపుర్లపాడు పంచాయతీకి చెందిన ముఖ్య నాయకులు, జిల్లా సగర కులస్తుల సంఘం ముఖ్య నాయకులు, దంత గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మండవిల్లి మోహనరావు, తన కుమారుడు జగదీష్, మహేష్‌లు, పాకివలస గ్రామానికి చెందిన ముద్ద రామదాసు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### – సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి



సంతబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

అధికారులు బృందాలుగా ఏర్పడి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మండలంలోని సంత బొమ్మాళి ఆర్‌బికె కేంద్రంలో పని చేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్లు, విఎఎలు ధాన్యం కొనుగోలు నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. రైతులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ధాన్యం తేమ పరిశీలించి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. రైతులతో కొనుగోలు విధానం గురించి చర్చించారు. రైతులు ఈసారి కనీసం మద్ధతు ధర పొందడానికి ఆర్‌బికెల ద్వారా ధాన్యం అమ్మడానికి నిర్ణయించుకు న్నారు. అయితే ముందుగా రైతులకు వ్యవసాయ సహాయకులు షెడ్యూల్ ఇచ్చి తదుపరి రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి, ఆ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లయితే ఆ ధాన్యాన్ని తూకం వేశాక మిల్లుకు పంపించడానికి సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం నగిరిపెంట గ్రామంలో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆర్‌బికెల ద్వారా జారీ చేయబడిన ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు ఉంటుందని తెలిపారు. ధాన్యం అమ్మకానికి అవసరమైన గోనెసంచులు, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి రవిప్రకాష్, ఎఓ శ్రీలక్ష్మి, ఎంపిడిఓ ఉమాసుందరి, తహశీల్దార్ చలమయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

### – పీడీ గణపతిరావు



బూర్జ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ పీడీ ఎన్.గణపతిరావు అన్నారు. మంగళవారం చీడివలస, కొల్లివలస గ్రామాల్లో జగనన్న వసతి గృహాల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం విలేకర్లుతో మాట్లాడుతూ మండలంలో 1773 గృహాలు మంజూరు చేయగా వీటిలో సొంత స్థలాలు ఉన్నవారు 1605 మంది వుండగా ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన స్థలాలు 168 ఉన్నాయి. వీటిలో పక్కా గృహాలు పూర్తయినవి 432, స్లాబ్‌లెవల్‌లో ఉన్నవి 321, ఎత్తుగోడలు కట్టినవి 101, పునాదు లెవల్ ఉన్నవి 100, బేస్మెంట్ స్థాయిలో ఉన్నవి 782 గృహాలు ఉన్నాయని పీడీ తెలిపారు. త్వరలోనే వీటిని పూర్తి చేయించి పూర్తి బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్ఎస్ గృహాలు కూడా వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ కల్లా బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఆయనతో పాటు గృహ నిర్మాణశాఖ ఎఇ ఎం.వి.రమణమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాం ప్రసాద్ మదన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సంతబొమ్మాళిలో సైన్స్ ఎగ్జిబిషన్



సంతబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌కు మండలంలోని పలు పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో నౌపడ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చిన చిన్నారులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో చూపర్లకు ఎంతగానో ఆకట్టుకున్నది. అలాగే సంతబొమ్మాళి, దండు గోపాలపురం, బోరుభద్ర విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ ఆకర్షణగా నిలిచాయి. సంతబొమ్మాళి మండల ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




శ్రీకాకుళం వార్త 25 Glorious years

బుధవారం, 14 డిసెంబర్ 2022


## నదీ తీర ప్రాంతాల భద్రతకు చర్యలు

### – శాసన సభాపతి తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

ఆమదాలవలస పట్టణానికి సమీప దూరాల్లో వంశధార, నాగావళి నదులు ప్రవహిస్తున్నాయని, వీటి ప్రవాహ తీరాల్లో ఉన్న గ్రామాల ప్రజానీకానికి భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నట్లు ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలం కలివరం గ్రామంలో రూ.25లక్షల అంచనాలతో రివర్ ప్రొటెక్షన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉండే నదీ ప్రవాహ తీర గ్రామాల్లో ప్రజా భద్రత కొరకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఆయా గ్రామాల్లో నది తీరానికి దగ్గరలో చేపట్టిన భవన నిర్మాణ పనులు, నీటి ఉధృతి ప్రవాహం కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయన్నారు. నిర్మాణం పూర్తయిన భవనాలు వరద ఉధృతికి కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. కొన్ని నెలల క్రితం కలివరం గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వరద నీటి ప్రవాహం కారణంగా కొంత భాగం కొట్టుకుపోవడం జరిగిందన్నారు. దీనిని అప్పట్లో పరిశీలించి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా రివర్ ప్రొటెక్షన్ పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఇందుకుమారి రఘురాజు, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపిపి తమ్మినేని శారదమ్మ, జెడ్పీటిసి బెండి గోవిందరావు, వైస్ ఎంపిపిలు మాను కొండ ధనలక్ష్మి, జగన్నాధరావు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు దశరథ, ఎన్ని రామచంద్రరావు, చిలకలపల్లి సురేష్, మెట్ట ఆనంద రావు, గురుగుబెల్లి నీలారావు, తేజ, కూటుకుప్పల సన్యాసిరావు, తిర్లంగి రామారావు తదితరులు వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త పనితీరుపై సూపర్‌వైజర్ దర్యాప్తు



కొత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

మండలంలోని గూనభద్ర ఆర్ అండ్‌ఆర్ కాలనీ పంచాయతీ పరిధి లోని భీమవరం అంగన్వాడీ కేంద్రాన్ని కొత్తూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.సుధావాణి మంగళవారం సందర్శిం చారు. ఇటీవల భీమవరం అంగన్వాడీ కార్యకర్త జి.భాగ్యం పనితీరుపై కొంత మంది లబ్ధిదారులు జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూపర్‌వైజర్ సుధారాణి కేంద్రాన్ని సందర్శించి పలువురు లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ఇదే విషయమై కొంత మంది లబ్ధిదారులు సూపర్‌వైజర్ వద్ద అంగన్వాడీ కార్యకర్త పనితీరు సరిగా లేదని ముఖ్యంగా పిల్లలకు ఇవ్వాల్సిన పాలు,గుడ్లు ఇతర పోషకాహారం సక్రమంగా ఇవ్వడం లేదంటూ సూపర్‌వైజర్ వద్ద మరోసారి ప్రస్తావించారు. దీంతో పాటు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు తరచూ కొట్టడం, తిట్టడం చేస్తున్నారని పలువురు తల్లులు గర్భిణీలు, బాలింతలు తెలిపినట్లు సూపర్‌వైజర్ సుధావాణి వద్ద తెలియజేస్తూ ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై వార్త ప్రతినిధి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుధావాణిని అడగగా భీమవరం అంగన్వాడీ కార్యకర్త పనితీరు సరిగా లేదన్న అభియోగంపై దర్యాప్తు చేసిన విషయం నిజమేనంటూ సూపర్‌వైజర్ సుధావాణి తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త జి.భాగ్యంపై తదుపరి చర్యలు నిమిత్తం దర్యాప్తు నివేదికను పై అధికారులకు నివేదించనున్నట్లు ఆమె తెలిపారు.

## మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



ఆమదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దుప్పల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన ఐదు ప్రాజెక్టులతో 12 హైస్కూళ్ల పిల్లలు వారు చేసిన ప్రాజెక్టులతో సహా ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం జరిగింది. మండల విద్యా మరియు సంక్షేమ అధికారి పైడి కూర్మారావు మాట్లాడుతూ ప్రతి ప్రాజెక్టు ఆలోచనాత్మకంగా ఉందని ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో క్రియేటివిటీ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసే విద్యార్థులు ఆ అంశాల విషయాలు చర్చించి నోట్స్‌లో రాసుకుని చాలా ఉత్సాహంగా అవగాహన చేసుకున్నారు. విజేతల ఎంపికకు న్యాయ నిర్ణేతగా జూనియర్ లెక్చరర్స్ వ్యవహరిస్తున్నారు. విజేతలను ఎంపిక చేసి జిల్లాస్థాయికి పంపించనున్నట్లు ఎంఇఓ రామారావు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలం, మున్సిపాలిటీలో గల 12 పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం ఇస్తే మద్దతు ధర



జలుమూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో జెసి మల్లార్పు నవీన్‌కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం ఇస్తే మద్ధతు ధర ఇవ్వగలమని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ 17 శాతం లోపు రీడింగ్ పరిగణనలోకి తీసుకుని రైతులకు మద్ధతు ధర ప్రకారం చెల్లిస్తామని అన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఆ విధంగా పాటిస్తే మిల్లర్లుకు ఒక బస్తాకు ఒక కేజీ అదనంగా ఇవ్వవల్సిన పని లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజగోపాలరావు, డిటి శ్రీనివాసరావు, ఎఓ కె.సురేష్, సిఎస్‌డిటి గణేష్, విఆర్వో, విఎఎలు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలి

పాతపట్నం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

విఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని ఆ సంఘ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, కార్యదర్శి బి.మురళీకృష్ణ కోరారు. రాష్ట్ర విఆర్వో సంఘం పిలుపు మేరకు విఆర్‌ఓలకు పని ఒత్తిడి తగ్గించుట గురించి సోమవారం మధ్యాహ్న భోజనం విరామం సమయంలో 1 గంట నుంచి 2 గంటల వరకు పాతపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి పాతపట్నం తహశీల్దార్ కె.రవిచంద్రకి వినతిపత్రం అందించడం జరిగింది. విఆర్వోలపై 24 గంటలు పని చేయడం వల్ల ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్నిసార్లు ప్రమాదాలకు కూడా గురవుతున్నారన్నారు. భూముల రీసర్వే వల్ల మరింత ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలన్నింటిలో విఆర్వోలే బాధ్యత కావడంతో ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఒత్తిడి తగ్గించాలని కోరారు. వారితో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

